నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
బుధవారం 27-3-2024 పేజీలు 16
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

# అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడు

## మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈర్లె అనూరాధ

## ప్రకటించిన వైసీపీ అధిష్టానం




**విశాఖపట్నం, మార్చి 26, మేజర్‌న్యూస్** :అనకాపల్లి వైసీపీ ఎంపీ అభ్యర్థిత్వంపై సస్పెన్స్ వీడిరది. ఏపీ ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పేరును ప్రతిపాదిస్తూ పార్టీ అధిష్టానం మంగళవారం నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బూడి ముత్యాల నాయుడు తనయ, జెడ్పీటీసీ ఈర్లె అనూరాధ పేరును కూడా ప్రకటించింది. వైసీపీ అధినేత, సీఎం జగన్ ఆదేశాల మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.

**ఊహించిందే**

ఏపీలో ఒకేసారి 175అసెంబ్లీ స్థానాలతో పాటు 24ఎంపీ స్థానాలకు అభ్యర్థుల పేర్లు ప్రకటించి వైసీపీ రికార్డు సృష్టించినా అనకా పల్లి ఎంపీ స్థానాన్ని మాత్రం పెండిరగ్‌లో ఉంచింది. ఇప్పటికే ఆక్కడ మిగతా 2లో

# వాల్తేరు డివిజన్‌కు రూ. 10 వేల కోట్ల ఆదాయం

## తూర్పు కోస్తా రైల్వేలో అత్యధిక ఆదాయం ఈ డివిజన్‌దే-భారతీయ రైల్వేలో రికార్డు నెలకొల్పిన వాల్తేరు



**విశాఖపట్నం, మార్చి 26, మేజర్‌న్యూస్** :తూర్పు కోస్తా రైల్వేలో వాల్తేరు డివిజన్‌కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. తూర్పు కోస్తా రైల్వేకి చెందిన ఉద్యోగులెవరైనా విశాఖ కేంద్రంగా ఉండే వాల్తేరులో పని చేయాలని కలలు కంటుంటారు. అంతటి ఖ్యాతినార్జించిన వాల్తేరు ఇప్పుడు భారతీయ రైల్వేలో రూ. 10 వేల కోట్లు ఆర్జించిన డివిజన్‌గా చరిత్రకెక్కింది. భారతీయ రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్ ఇప్పటి వరకూ ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా ఇన్ని కోట్ల రూపాయలు ఆర్జించడం ఇదే మొదటిసారి. 2023-24 ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఐదు రోజుల ముందు ఈ అద్భుతమైన విజయాన్ని సాధించింది. దీంతో నూతనంగా ఏర్పాటు కానున్న సౌత్ కోస్ట్ జోన్ విభజనకు చారిత్రాత్మక ఘట్టం లేవనెత్తింది. ఇంతటి ఆర్థిక ప్రగతిని సాధించిన ఉద్యోగులను, ఉద్యోగ మిగతా 2లో

# వంశీకి లైన్ క్లియర్!

## విశాఖ దక్షిణ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు -జనసేనాని పవన్ కల్యాణ్ భరోసా



**విశాఖపట్నం, మార్చి 26, మేజర్‌న్యూస్** :విశాఖ దక్షిణ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా వంశీకృష్ణ శ్రీనివాస్ అభ్యర్థిత్వం ఖరారైంది. వైసీపీ ఎమ్మెల్సీగా పని చేసిన వంశీ ఆ తర్వాత పదవిని వదులుకుని జనసేనలోకి వచ్చారు. వంశీకి ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తామని జనసేనాని పవన్ కల్యాణ్ అప్పట్లోనే హామీ ఇచ్చారు. ఇటీవల జనసేన విడుదల చేసిన 18మంది జాబితాలో వంశీ పేరు లేకపోవడంతో అనేక ఊహాగానాలొచ్చాయి. ఈ నేపథ్యంలో వంశీని మంగళవారం పవన్ కల్యాణ్ విజయవాడ రప్పించుకుని సుధీర్ఘ చర్చల అనంతరం వంశీ పేరును ఖరారు చేసినట్టు తెలిసింది. భీమిలి నియోజకవర్గం నుంచి కూడా వంశీ పేరును పరిశీలించినప్పటికీ విశాఖ దక్షిణం నుంచయితే వంశీకి బావుం టుందని జనసేన, టీడీపీ నేతలు సూచించడంతో అధిష్టానం పునరాలోచించింది. చాలా కసరత్తు అనంతరం చివరకు వంశీకి దక్షిణం టిక్కెట్‌నే ఖరారు చేశారు.

**సీనియర్ నేతగా పట్టు**

సీనియర్ రాజకీయ నేతగా విశాఖలో వంశీకి పట్టుంది. ఎమ్మెల్సీగా పని చేశారు. గతంలోనూ అనేక పదవులు అధిరోహించారు. ఈ క్రమంలో విశాఖ దక్షిణ టిక్కెట్‌ను మిగతా 2లో

## విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడిగా

# గండి బాబ్జీ

## పలువురికి జాతీయ, రాష్ట్ర పదవులు

## అప్పగించిన చంద్రబాబు



**విశాఖపట్నం, మార్చి 26, మేజర్‌న్యూస్** : సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగుదేశం పార్టీలో పలువురికి పదవులు దక్కాయి. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా రెడ్డి సుబ్రహ్మణ్యం, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కేఎస్ జవహర్, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులుగా గండి బాబ్జీ, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులుగా బీవీ వెంకట రాముడు, రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శులుగా సీఎం సురేష్, మన్నే సుబ్బారెడ్డి, కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ముదునూరు మురళీ కృష్ణ రాజు, వాసురెడ్డి ఏసురాజు నియమితులయ్యారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు

## అనకాపల్లి జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, మార్చి 26 ,మేజర్ న్యూస్:** వేసవిలో జిల్లాలోనున్న గ్రామాలు, పట్టణాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటిక ప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికా రులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ఆర్.డబ్ల్యు. ఎస్., గ్రామ పంచాయితీ, పురపాలక, నగరపాలక అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలలో పరిస్థితులను గమనిస్తూ ఇంజనీరింగు, ఇతర సాంకేతికమిగతా 2లో

# వలంటీర్లపై విషం చిమ్మడం తగదు

## - వైసీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట మార్చి 26,మేజర్ న్యూస్:** వలంటీర్లను టెర్రరిస్టులతో పోల్చుతూ ఆరోపణలు చేసిన శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డిపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటనలో వలంటీర్లపై విషం చిమ్మడం తగదని పేర్కొన్నారు. వలంటీర్లపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కరోనా సమయంలోనూ, ఆ తర్వాతా పింఛన్లు, సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు అత్యు త్తమ సేవలందిస్తున్న వలంటీర్లను ఉగ్రవాదులతో పోల్చడం టీడీపీ దుష్టపన్నాగాలకు నిదర్శనమని దుయ్యబట్టారు.ప్రజలంతా వలంటీర్లను తమ సొంత బిడ్డల్లా ఆదరిస్తుంటే టీడీపీ, జనసేన మాత్రం మిగతా 2లో

# పాలన పై పట్టు లేని టీడీపీ పార్టీ నాయకులు

## -స్థిరత్వం లేని తెలుగుదేశం పార్టీ నాయకులు
## -అభివృద్ధికి చిరునామా చీపురుపల్లి
## -అభివృద్ధికి కేరాఫ్ బొత్స



**గుర్ల, మార్చి 26, మేజర్‌న్యూస్:** చీపురుపల్లి పేరు చెబితే బొత్స సత్యనారాయణ అనే పేరు ప్రతి ఒక్కరు అదే పేరు మిగతా 2లో

# వాల్తేరు డివిజన్‌కు రూ. 10 వేల కోట్ల ఆదాయం

మొదటిపేజీ తరువాయి

బృంద అసాధారణమైన పనితీరును డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ మంగళవారం అభినందించారు. ఈ మైలు రాయిని సాధించినందుకు మొత్తం జట్టు యొక్క అంకితభావం, కృషిని నొక్కి చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23తో పోలిస్తే 10 శాతం కంటే ఎక్కువ వృద్ధిని సూచిస్తుంది. ఈ విజయానికి కస్టమర్-ఫోకస్డ్ స్ట్రాటజీలు, కస్టమర్‌లతో సన్నిహిత సమన్వయం, కార్యాచరణ సామర్థ్యం మెరుగుదలలు, సామర్థ్య మెరుగుదలలు, ప్రయాణీకుల సౌకర్యాల నవీకరణలు, సమర్థవంతమైన సిబ్బంది నిర్వహణ వంటి అనేక అంశాలను ఈ సందర్భంగా డీఆర్‌ఎం గుర్తు చేసుకున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, భద్రతా సమస్యలు, డబ్లింగ్ మరియు ట్రిపుల్ లైన్ పనులు వంటి కొనసాగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు మరియు భద్రతకు సంబంధించిన ఆధునికీకరణ ప్రయత్నాలు వంటి వివిధ సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, వాల్టెయిర్ డివిజన్‌లోని అన్ని విభాగాలు ఈ చారిత్రాత్మక ఫీట్‌కు దోహదపడే అత్యుత్తమ పనితీరును ప్రదర్శించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముందుచూపుతో, విభాగం తన ఊపును ఇలానే కొనసాగించాలని, అందుకు బృందం కట్టుబడి ఉండడం అభినందనీయమంటూనే, 2023-24 ఆర్థిక సంవత్సరాన్ని ఉన్నత స్థాయిలో ముగించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇది శ్రేష్ఠత మరియు నిరంతర అభివృద్ధి పట్ల దాని అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని కొనియాడారు.

# అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడు

మొదటిపేజీ తరువాయి

పోటీ చాలా ఉంది. సిటింగ్ ఎంపీ బీవీ సత్యవతితో పాటు చాలా పేర్లే వినిపించాయి. అయితే ప్రతిపక్ష కూటమి పార్టీలు రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ పేరును ఇక్కడి ఎంపీగా ప్రకటించడంతో ఆయనకు ధీటైన వ్యక్తి కోసం వైసీపీ పరిశీలించింది. చివరగా బూడి ముత్యాల నాయుడు పేరునే ఖరారు చేసింది.

కుమార్తెకు ఎమ్మెల్యే టిక్కెట్

జెడ్పీటీసీ నుంచి డిప్యూటీ సీఎం స్థాయి వరకు బూడి ముత్యాల నాయుడు ఎదిగారు. మంచికి మారు పేరుగా ఆయన స్థానం సంపాదించుకున్నారు. గ్రామాల్లో రోడ్లు వేయించడంలో ఆయన రికార్డులకెక్కారు. అంతేకాకుండా తన నియోజకవర్గంలో ప్రతి ఒక్కర్నీ పేరు పెట్టి పిలవగల సామర్థ్యం ఆయనకుంది. బూడి ముత్యాల నాయుడు మాడుగుల నియోజకవర్గం నుంచి రెండు సార్లు పోటీ చేసి విజయం సాధించారు. ఇదిలా ఉంటే బూడి ముత్యాలనాయుడు కుమార్తె ఈర్లె అనూరాధ కె.కోటపాటు జెడ్పీటీసీగా పని చేస్తున్నారు. వాక్చాతుర్యంతో పాటు ఇప్పటికే వైసీపీ మహిళా కమిటీలో ఆమె అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. అందుకే ఇటీవల మాడుగుల ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థిగా బూడి పేరును ప్రకటించినా, తాజా సమీకరణాల నేపథ్యంలో ఆయన్ను అనకాపల్లి ఎంపీగా పంపించి, ఆయన స్థానంలో బూడి కుమార్తె అనూరాధను మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థినిగా పార్టీ ప్రకటించిందని స్థానిక నేతలు చెబుతున్నారు.

# వంశీకి లైన్ క్లియర్!

మొదటిపేజీ తరువాయి

ఖరారు చేశాక, అందరూ కలిసి పని చేసుకోవాలంటూ అధినేత పవన్ ఇక్కడి ఇతర నాయకులతో చెప్పినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే వంశీ గెలుపు ఖాయమని నేతలే చెబుతున్నారు. అధికార వైసీపీలో ఇప్పటికే వర్గపోరు నడుస్తోంది. క్షేత్రస్థాయిలో నేతలు ఎవరికి వారే అన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఇదంతా వంశీకి కలిసొస్తుందని నేతలు చెబుతున్నారు.

మూడిరట్లోనూ అధ్యక్షుడే

వంశీకృష్ణ గతంలో ప్రజారాజ్యం పార్టీ తరపున నగరాధ్యక్షుడిగా పని చేశారు. ఆ తర్వాత వైసీపీ నగరాధ్యక్షుడిగా కూడా బాధ్యతలు చేపట్టారు. తాజాగా పార్టీ మారడంతో జనసేన విశాఖ అధ్యక్షుడిగా కూడా పని చేస్తున్నారు. ఇవన్నీ విశాఖ దక్షిణ ఎమ్మెల్యేగా వంశీ గెలిచేందుకు పనికొస్తాయని నేతలు చెబుతున్నారు. ఈ నియోజకవర్గంలో అన్ని వర్గాలతోనూ వంశీకి పరిచయాలున్నాయి. పార్టీని బలోపేతం చేసేందుకు అందరు నేతలు కలిసి రావాలని ఇప్పటికే అధిష్టానం నుంచి పిలుపు రావడంతో ఈ సారి ఎమ్మెల్యే వంశీయేనని ఆయన వర్గీయులు చెబుతున్నారు.

# పాలన పై పట్టు లేనిటీడీపీ పార్టీ నాయకులు

మొదటిపేజీ తరువాయి

చెబుతారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం రాత్రి మండలంలో రాగోలు గ్రామంలో సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరు చెబితే బొత్స పేరు వినపడుతుందన్నారు. తన నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు అందించారు తాను పార్టీలకు అతీతంగా అందరికీ సేవ చేసిన అన్నారు తనకు ఓటు అడిగి హక్కు ఉందన్నారు తాను మాయమాటలు చెప్పడం జిమ్మిక్కులు చేయడం సినిమా డైలాగ్ చెప్పడం తనకు చేతకాదు అన్నారు. తన నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దానన్నారు కనీసం తెలుగుదేశం పార్టీకి ఈ నియోజకవర్గానికి నాయకుడే లేరన్నారు గత మూడు నెలల నుంచి నాయకుడు కోసం వెతుకుతున్నారన్నారు వారికి స్థిరత్వం లేదన్నారు ఇక్కడ ఉండరు కనీసం ప్రజల గురించి పట్టించుకోరు అలాంటి వారిని ఎన్నుకుంటే ప్రజలు అన్యాయమైపోతారన్నారు అలాంటి వారికి ఓటు వేస్తే ఈ ప్రాంత ప్రజలు జీవితాలు నాశనం అవుతాయి అన్నారు ఇప్పటికైనా ఆలోచన చేసి అంద ుబాటులో ఉన్న నాయకుడు అర్థం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్ధరాత్రి అయిన అపరాత్రి అయిన ప్రజలు కష్టసుఖాలుల్లో తాము ఉన్నామని ప్రజలను ఓట్లు అడిగే హక్కు తమకు ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇదే ప్రాంతంలో పుట్టి ప్రజలుమధ్యలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు జడ్పిటిసి అప్పలనాయుడు బంగారు నాయుడు జిల్లా నాయకులు కె.వి సూర్యనారాయణ రాజు గ్రామ సర్పంచ్ బంగారునాయుడు గ్రామ ఎంపీటీసీ రామకృష్ణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వలంటీర్లపై విషం చిమ్మడం తగదు..

మొదటిపేజీ తరువాయి

నక్సలైట్లు, టెర్రరిస్టుల్లా పోలుస్తూ వారిని అవమానపరచడం బాధాకరమని అన్నారు . మరో విషయం టీడీపీ, జనసేన నేతలు గుర్తుపెట్టుకోవాలని, వలంటీర్లు ఎక్కడినుంచో తీసుకొచ్చినవారు కాదని, ఆయా ప్రాంతాల్లోని 50 ఇళ్ల పరిధిలోని వారేనని గుర్తుచేశారు. అంటే ఆ ప్రాంతాల్లోనివారి సొంత మనుషులే వలంటీర్లుగా ఉన్నారని, అటువంటి నిస్వార్థ సేవకులపై నోరుపారేసుకోవడం మంచిదికాదని హితవు చెప్పారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు

మొదటిపేజీ తరువాయి

సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. భూగర్భ జలాల నీటి మట్టాలను అంచనా వేస్తూ తదనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలన్నారు. అవసరమయ్యే నీళ్ళ ట్యాంకుల గూర్చి ముందుగానే జాగ్రత్తపడాలన్నారు. నీటి వాడకం, చెరువులు కుంటలను పరిరక్షింకోవడం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ శాఖ, నర్సీపట్నం, ఎలమంచిలి పురపాలక, అనకాపల్లి జీవియంసి శాఖల అధికార్లు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారికి పెద్ద సాయం

**విజయనగరం టౌన్, మార్చి 26, మేజర్‌న్యూస్:** కష్టంలో ఉన్నవారిని అక్కున చేర్చుకుని చేతనైనంత సాయం చేయడమే జిల్లా ఆర్యవైశ్య మిత్రుల గ్రూప్ లక్ష్యమని గ్రూప్ అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్ అన్నారు. మంగళవారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద జరిగిన సమావేశంలో శేఖర్ మాట్లాడుతూ జామి మండలం రామభద్రపురంలో చిరు వ్యాపారం చేస్తూ జీవిస్తున్న తెలగంశెట్టి సత్యనారాయణ దంపతులు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డారు. తీవ్ర గాయాలుతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స గ్రూప్ సభ్యుల సహకారంతో వైద్యం కోసం రూ,1 లక్ష 20 వేల రూపాయలు సత్యన్నారాయణ కుటుంబ సభ్యులకు అందిం చారు. జిల్లా ఆర్యవైశ్య మిత్రులు రూ45వేలు, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ రూ75 వేలు సాయం అందించినట్లు తెలిపారు.

# కోడ్ కు ముందే ఉన్న శిలాఫలకాలకు కోడ్ వర్తించదు

## జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి



**విజయనగరం, బ్యూరో, మార్చి 26, మేజర్‌న్యూస్:** ఎన్నికల కోడ్ అమలులోనికి రాక ముందు లబ్ధిదారుల వద్ద నున్న పాస్ పుస్తకాల పైన లేదా ఏ ఇతర లబ్ధిదారు కార్డుల పైన ఉన్న ప్రభుత్వ లోగోలు, ముఖ్యమంత్రి ఫోటోలు ఎన్నికల కోడ్ ఉల్లంఘన క్రిందకు రావని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్పష్టం చేశారు. అదే విధంగా కోడ్ రాక ముందు వేసిన శిలా ఫలకాలు, సర్వే రాళ్లకు కూడాకోడ్ వర్తించదని తెలిపారు. మోడల్ కోడ్ అమలు అధికారులు కోడ్ లోని అంశాలను క్షున్నంగా చదవాలని తెలిపారు. ప్రతి రోజు పత్రికలలో సర్వే రాళ్ళ పై ముఖ్యమంత్రి పేరు ఉందని, కోడ్ ఉల్లంఘన జరుగుతోందని వచ్చే వార్తల పై కలెక్టర్ స్పందించారు.

# హెూలీ పండుగ సంబరాల్లో సిరి సహస్ర

**విజయనగరం టౌన్, మార్చి 26, మేజర్‌న్యూస్:** విజయనగరం నగర పాలక సంస్థ ,ఎన్.సి.ఎస్.దియేటర్ వద్ద గల తోషిణ్ వాలా భవన్ నందు నిన్న రాత్రి జరిగిన రంగుల హెూలీ పండుగ సంబరాల్లో చిన్న శ్రీను సోల్జ ర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) పాల్గొని అందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెూలీ పం డుగ అందరిలోనూ ఉత్సాహాన్ని నింపుతుందనీ, ఈ పండుగ అందరినీ ఏకం చేస్తుందనీ, భిన్నత్వంలో ఏకత్వం అనే సూక్తికి సరైన నిదర్శనమన్నారు. కుల, మతాలకు అతీతంగా జరుపుకొనే రంగుల పండుగ హెూలీ అని హెూలీ పం డుగ ప్రేమ, ఆనందం, సోదర భావాన్ని పెంచుతుంది అని ఆమె అన్నారు. అనంతరం అందరితో కలిసి విందు భోజనం చేసి సంతోషంగా గడిపారు.

# కొత్తూరులో పంచాయతీ రాస్తా మాయం!

- ముప్పై ఏళ్లుగా ఉన్న దారి ఇప్పుడు లేదాయే?
- నాడు రాస్తా... నేడు జీరాయితి
- ఇళ్లకు దారి లేక అవస్థలు పడుతున్న సాయి నగర్ ప్రజలు

**అనకాపల్లి, మార్చి 26, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలం కొత్తూరు మేజర్ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. నాడు చెరువు, నేడు రాస్తా, రేపు ఏంటో ? ఇలా దినదినాభివృద్ధి చెందుతున్నా ఆక్రమణలు మాత్రం అధికారులకు కానరావడం లేదు. స్థానిక సాయి నగర్ పరిధిలో ముప్పై ఏళ్లుగా ఇళ్ళులు కట్టుకుని నివసిస్తున్న ప్రజలకు ఇప్పుడు రహదారి లేకుండా పోయింది. ఇళ్ల స్థలాలు కొనుక్కునప్పుడు రిజిస్టర్ డాక్యుమెంట్ పత్రాల హద్దుల్లో ఆరున్నర అడుగుల పంట కాలువ, పంచాయతీ రాస్తా(రోడ్డు) ఉన్నప్పటికీ, ఆ భూమి నాదేనంటూ ఒకరు రావడం, డెవలప్మెంట్ పేరుతో రోడ్డుకు అడ్డుగా గోతిని తీసి పునాదులు నిర్మాణాలకు పూనుకోవడం విశేషం. ఈ మేరకు ఇరు పార్టీల వారు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేశారు. కాగా గత ఏడాది ఫిబ్రవరిలో స్థానికులు స్పందనలో ఫిర్యాదు చేయగా మండల



అధికారులు రెవెన్యూ అధికారుల సమన్వయంతో సర్వే చేసి పంట కాలువకు పది లింకులు అనగా సుమారు రెండు మీటర్ల దూరం వరకు ప్రభుత్వ భూమి ఉందని ఎండార్స్మెంట్ ఇచ్చారు. అయినప్పటికీ ఇళ్లకు వెళ్లేందుకు రహదారి కూడా లేకుండా పూర్తిగా నాదేనంటూ గోతులు తియించేసారని, రెవెన్యూ అనుమతులు లేకుండానే సదరు స్థలంలో గ్రావెల్ పోడుస్తున్నారు అని స్థానికులు వాపోయారు. ఇంత అడ్డుసుడిగా రియాల్టర్ నడుచుకోవడానికి గల కారణం అధికారులు అందరూ ఎన్నికల కారణంగా బిజీగా ఉండడమేనని, ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలను అరికట్టి స్థానికులకు రహదారి భాగ్యం కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ పేదకుటుంబాన్ని ఆదుకోండి

## -దాతలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతి

భీమునిపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్ : ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డ భీమిలి జోన్ 3వ వార్డు బోయవీధి గ్రామానికి చెందిన మత్స్యకారుడు కాసరపు నూకరాజు కుటుంబాన్ని ఆర్థిక సహాయం ద్వారా ఆదుకోవాలని దాతలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. విశాఖపట్నం నోవెటెల్లో జిమ్ కోచ్ గా పనిచేస్తున్న కాసరపు నూకరాజు (39) మూడు నెలల క్రితం తెల్లవారుజామున డ్యూటీకి బయలుదేరుతుండగా భీమిలి శివాలయం గుడివద్ద కొత్తగా వేసిన స్పీడ్ బ్రేకర్లను గమనించక అదుపుతప్పి పడిపోవడంతో తలకు తీవ్రమైన గాయం అయింది. వెంటనే విశాఖపట్నంలో ఉన్న కేజీహెచ్ కి 108 లో తరలించి చికిత్స చేయడమైనది. ఆసుపత్రిలో మూడు వారాలకు పైగా ఉన్నా చికిత్సలో ఎటువంటి పురోగతిలేదు. కాళ్ళు, చేతులు చలనం లేని స్థితిలో బోయవీధిలో గల వారింటికి తీసుకొని వచ్చారు. ఇక్కడే స్థానిక వైద్యుల పర్యవేక్షణలో ఫిజియో థెరఫీ చేస్తూ నేటివరకు ప్రాధేయపడ్డారు. వైద్యుల సలహామేరకు మంగళవారం ఉదయం విశాఖపట్నంలో ఉన్న ఏ1 ఆసుపత్రికి మరలా అంబులెన్స్ లో తీసుకొని వెళ్లారు. ఇతనికి తల్లిదండ్రులతో పాటు భార్య, రెండేళ్ల వయస్సు ఉన్న చిన్నబాబు ఉన్నాడు. పేద కుటుంబానికి చెందిన



కాసరపు నూకరాజు కుటుంబాన్ని ఆదుకోవాలని, వారికి దాతలు సహకరించి ఆర్థికంగా సహాయం చేసినట్లయితే ఉపశమనం కలిగే అవకాశం ఉందని గంటా నూకరాజు కోరారు. దాతలు ఎవరైనా సహాయం చేయాలనుకుంటే పేషెంట్ పేరుమీద ఉన్న బ్యాంకు ఖాతాకు గాని, ఫోన్ పే ద్వారా గాని సహాయం చేవలసినదిగా విజ్ఞప్తి చేసారు. వివరాలు : కాసరపు నూకరాజు, స్టేట్ బ్యాంకు ఖాతా నెంబర్ : 32036433141 లేదా ఫోన్ పే నెంబర్ : 9052424332 కి చేయవలసినదిగా గంటా నూకరాజు కోరారు.

# వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తా



నర్సీపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తానని నర్సీపట్నానికి చెందిన సీనియర్ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు మంగళవారం విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో సుదీర్ఘకాలం ఉన్నానన్నారు. గతంలో బీఎస్పీ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినట్లు గుర్తు చేశారు. తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి ఆ పార్టీలో ఇప్పటివరకు కొనసాగానని, అయితే ఇప్పటివరకు ఎటువంటి సభ్యత్వం తీసుకోనందున ఆ పార్టీకి రాజీనామా చేయాల్సిన అవసరం ఉండబోతున్నారు. 2024 ఎన్నికలలో అవకాశం ఉన్నంత వరకు స్వతంత్ర అభ్యర్థిగానే పోటీ చేయాలని ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆత్మాభిమానం చంపుకొని ఇతర పార్టీలతో ప్రయాణించడం తనకు ఇష్టం లేదని, అందువల్లనే తాను స్వతంత్ర అభ్యర్థిగా ఈ దఫా ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యానని తెలిపారు. ఏ రాజకీయ పార్టీలతో తనకు విభేధాలు లేవని, ఇప్పటి వరకు ఏ పార్టీ నుండీ తాను ఎటువంటి ప్రతిఫలం ఆశించలేదని, ఇతర పార్టీల్లో తన మనస్సును చంపుకొని ప్రయాణించడం ఇష్టం లేకే మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆలోచన తన స్వతంత్ర నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు.

# నర్సీపట్నం వైసీపీలో చేరికలతో నూతనోత్సాహం



నర్సీపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్ : నర్సీపట్నం వైసీపీలో పలు కుటుంబాలు చేరికల పరంపర కొనసాగుతుంది. దీంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తుంది. మంగళవారం ఒక్కరోజే నియోజకవర్గంలోని మూడు ప్రాంతాల నుండి 45 కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీలో చేరాయి. మాకవరపాలెం మండలం బూరుగుపాలెం శివారు రామరాయుడుపాలెం నుండి 20కుటుంబాలు, గొలుగొండ మండలం సిహెచ్ నాగపురంలో 10కుటుంబాలు, నర్సీపట్నం మండలంలోని గురందరపాలెం నుండి 15 కుటుంబాలు ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ సమక్షంలో టిడిపి నుండి వైసీపీ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వీరికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రజలు నమ్మరని, 2014 ఎన్నికలలో 600 హామీలు ఇచ్చి, 60 హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 99 శాతం మేనిఫెస్టోలోని హామీలు నెరవేర్చి చూపించారన్నారు. మరలా జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి పార్టీలో చేరిన వారందరూ ముఖ్యమంత్రి చేసిన మేలులను ప్రతి కుటుంబానికి వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రంధరపాలెం సర్పంచ్ సేనాపతి వెంకటరత్నం ( చినబాబు ) , సిహెచ్ నాగపురం సర్పంచ్ రఘురాం, మాకవరపాలెం, గొలుగొండ మండల నాయకులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో రెండో రోజూ కొనసాగిన పోలీసుల ఫ్లాగ్ మార్చ్




నర్సీపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్ : రానున్న సాధారణ ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి, మీకు అండగా మేమున్నాం అంటూ ధైర్యం చెప్పడానికి నర్సీపట్నం పట్టణ పోలీసులు సోమవారం ప్రారంభించిన ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం రెండో రోజైన మంగళవారం కూడా కొనసాగింది. పట్టణ సీఐ కాంతి కుమార్ ఆధ్వర్యంలో ఆర్ పి ఎస్ ఎఫ్ సాయుధ బలగాలు, పట్టణ పోలీసు సిబ్బంది మున్సిపాలిటీలోని బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, అయ్యన్న కాలనీ, గచ్చపు వీధి ప్రాంతాలలో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ కాంతి కుమార్ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి, అదే సమయంలో ప్రజలందరికీ పోలీసుల తరఫున భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సుధాకర్, ఆర్ పి ఎస్ ఎఫ్ 11వ బెటాలియన్ ఎస్సై హరీష్ చంద్ర, ఏఎస్ఐ వికాస్ సింగ్ పాల్గొన్నారు.

# నిత్య యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



భీమునిపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్ : పురుషోత్తపురంలోని శ్రీ వెంకటేశ్వర హైట్స్ అపార్ట్మెంట్ పైన భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ మరియు పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిత్య ఉచిత యోగ శిక్షణ శిబిరమును ప్రారంభించినట్లు విశాఖ జిల్లా భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షులు టి.ఎస్.వి. ప్రసాదరావు తెలిపారు. ఈ శిబిరమును హరిద్వార్ నుండి వచ్చిన సౌత్ ఇండియా కోఆర్డినేటర్ శ్రీ స్వామి రిత్ దేవుజి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి స్వయంగా రెండు గంటలు క్లాస్ చెప్పినట్లు ఆయన తెలిపారు. స్వామి రితిదేవ్జీ మాట్లాడుతూ నిత్య యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు, దీర్ఘకాలిక సమస్యలకు ఏకైక సంజీవని యోగా మాత్రమే అని అన్నారు. ఆధ్యాత్మికత, ధ్యానం , ప్రతిరోజు సాధనతో విద్యార్థులకు మరింత జ్ఞాపక శక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. యోగా సెంటర్ ప్రతినిధి ఆకుల లతాకుమారి మాట్లాడుతూ పతంజలి సంస్థ ద్వారా ఉచితంగా యోగా నేర్పించే శిబిరమని దీనిలో అన్ని వయసుల వారు అన్ని మతములవారు స్త్రీలు, పురుషులు, పిల్లలు, వృద్ధులు అందరూ పాల్గొనవచ్చునని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే వివరాలకు ఈ ఫోన్ నెంబర్లు 9492236260 సంప్రదించాలని కోరారు. ఈ శిబిరంలో పతంజలి యోగ సమితి వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకే ప్రభాకర్ పాల్గొన్నారు.

# భీమిలి క్రాస్ రోడ్డు పోలీస్ చెక్ పోస్ట్ వద్ద విస్తృత తనిఖీలు



భీమునిపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికలు జరుగుచున్న సందర్భంగా, విశాఖపట్నం జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డి. ఎస్. ఇ. ఓ. బి. శ్రీనివాసరావు అడిషనల్ ఎస్. పి.వారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ యు .సుబ్బారావు పర్యవేక్షణలో భీమిలి క్రాస్ రోడ్ వద్ద ఉన్న పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మంగళవారం డాగ్ స్క్వాడ్ తో గంజాయి, అక్రమ మద్యం, ఇతర మత్తుపదార్ధాలు(ఎన్. డి. పి. ఎస్.), అక్రమ నగదు రవాణా కొరకు వాహనాలను విస్తృత తనిఖీలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎస్. ఇ.బి. ఎ ఇ ఎస్ యు . సుబ్బారావు, రాజులనాయుడు సీఐ , భీమిలి ఎస్. ఇ. బి., సి. ఐ వి.రామకృష్ణ, ఎస్. ఐ. లు పి . చిన్నంనాయుడు, వి . వేణుగోపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నికి కాళి బూడిదైన నీలగిరి తోట



ఆనందపురం మార్చి ,26 మేజర్ న్యూస్ : మండలంలో మంగళవారం మధ్యాహ్నం సుమారు మూడు ఎకరాల నీలగిరి తోట అగ్నికి ఆహుతి అయింది వివరాల్లోకెళ్తే ఆనందపురం మండలం సొంట్యా రెవెన్యూమిది వానిపాలెం సర్వే నెంబర్ 347/1 పి సుమారు మూడు ఎకరాల నీలగిరి తోట సవరవెల్లి రాంబాబు తండ్రి నారాయణ తాలూకా తోట అగ్నికి లలో కాలిపోయింది , అందిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది కొంతమేర మంటలను అదుపు చేశారు,సుమారు మూడు లక్షల వరకు ఆస్తి నష్టం ఉంటుందని యజమాని వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా కోరుచున్నారు

# విశాఖ పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న శ్రీ భరత్

## భీమిలి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ రామానాయుడు



భీమునిపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రక ఎన్నికల్లో ఎన్డీయే విశాఖ పట్నం పార్లమెంట్ అభ్యర్థిగా ఎం. శ్రీభరత్ ఖరారు కావడంతో, నగరంలో ఉన్నటువంటి వారి నివాసంలో భారతీయ జనతాపార్టీ భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు, జిల్లా మత్స్యకార సెల్ కన్వనర్ వాసుపల్లి శ్రీహరి వారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. వారితో మాట్లాడుతూ విశాపట్నం పార్లమెంట్ మరియు, భీమిలి అసెంబ్లీ ఎన్డీఏ అభ్యర్థుల గెలుపునకు కావాల్సిన సమీకరణాలు పై చర్చించి భీమిలి బీజేపీ కార్యాలయానికి ఆయనను ఆహ్వానించడం జరిగింది.

# శ్రీకాకుళం

## 28న అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామివారి హుండీ లెక్కింపు

### ఉప కమీషనర్ ఎస్.చంద్రశేఖర్

**శ్రీకాకుళం, మార్చి 26, మేజర్‌న్యూస్:** అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవస్థానం హుండీలను మార్చి 28వ తేది గురువారం ఉదయం 8 గంటలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది, అనువంశిక ధర్మకర్త, పాలక మండలి సభ్యులు, అర్చకులు, భక్తులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో హుండీలను తెరవనున్నట్లు ఈ మేరకు సోమవారం ఉప కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ ఒక ప్రకటన జారీ చేశారు.

## కార్మికులు పరిశ్రమ భద్రతే యాజమాన్య ధ్యేయం

### 53వ జాతీయ భద్రత వారోత్సవ ముగింపు వేడుకలు



**రణస్థలం, మార్చి 26, మేజర్‌న్యూస్:** 53వ జాతీయ భద్రత వారోత్స వాలు సందర్భంగా స్థానిక అపిటోరియ పార్మ ప్రవేట్ లిమిటెడ్ యూనిట్-4 లో ముగింపు సభ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా డైరక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ గౌరవనీయులైన శ్రీ డి.చంద్రశేఖర్ గారు గౌరవ అతిథిగా డిప్యూట్టీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరిస్ శ్రీ బి.రాంబా బు విచ్చే శారు. ఈ ముగింపు వేడుకలు సైట్ హెడ్ శ్రీ మదన్ కుమార్ , సైట్ సేఫ్టి హెడ్ శ్రీ సంపత్ రెడ్డి, హెఆర్ హెడ్ శ్రీ కమలాకర్ రెడ్డిఆధ్వా ర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుక సందర్భంగా ముఖ్య అతిధి సభను ఉద్దేసించి కార్మికుల భద్రతను గురించి మాట్లాడారు. ఏ పరిశ్రమ అయిన అభివృద్ధి పథంలో నడవాలన్న కార్మికుల పరిశ్రమ భద్రత ముఖ్య మని ఈ సంద ర్భంగా తెలియ జేశారు. ఈ వేడుకలో ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలతో, భద్రత పాటలు నాటికలతో అంగరంగ వైభవంగా ముగిసింది.

## గాయపడిన తోటి కార్మికునికి ఆర్థిక సహాయం

### సంతోషిమాతభవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విరాళం



**నరసన్నపేట, మార్చి 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని కామేశ్వరి పేట పంచాయతీ కొల్లవానిపేట గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పెయ్యిల రాజుకు మంగళవారం శ్రీ సంతోషిమాత భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు తర్ర లక్ష్మణరావు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవలతను పనిచేస్తున్న భవనం పై నుండి కింద పడిపోయిన రాజుకు తీవ్ర గాయాలయ్యాయని ఆయన ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని సంఘ సభ్యులు అందరూ కలిసి విరాళం అందజేశారని అధ్యక్షులు తర్ర లక్ష్మణరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు శిమ్మ ఉమా, కార్యదర్శి ఎల్. అక్కు నాయుడు, సభ్యులు బోర సూర్యనారాయణ రావు, పైల రాము, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూలడానికి సిద్ధంగా ఉన్న కలమట రాజకీయ కోట

### - వారం రోజుల్లో భవిష్యత్ నిర్ణయం ప్రకటిస్తామని చెప్పిన ఆగని తెలుగు తమ్ముళ్లు
### - మామిడి కి మద్దత్తు ఇచ్చేందుకు సిద్ధపడుతున్న కలమట అనుచరులు



**కొత్తూరు, మార్చి 26, మేజర్‌న్యూస్:** జిల్లాలో నలపై ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగి రాజకీయాలలో శాసించిన కలమట రాజకీయ కోటలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. పాతపట్నం నియోజకవర్గం దేశం టిక్కెట్ కలమట వెంకటరమణ కు కాకుండా మామిడి గోవిందరావు కు అధిష్టానం ప్రకటించడం నియోజకవర్గం లో కలమట అనుచరులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆదివారం అభిమానులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో టిక్కెట్ కేటాయింపు విషయం లో అధిష్టానం వారం రోజుల్లో పునః పరిశీలించ నాట్లైతే ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని ప్రకటించిన రెండు రోజులు గడవక ముందే మామిడి గోవిందరావు మద్దత్తు ఇచ్చేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. ఇదిలా వుండగా సోమవారం మామిడి గోవిందరావు కొత్తూరు మండలం లో విస్తృతం గా పర్యటించి కలమట కు అత్యంత సన్నిహితులను కలసి తనకు మద్దత్తు ఇవ్వాలని కోరారు కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాసు నాయుడు, మాజీ సర్పంచ్ ఎద్దు కన్నం నాయుడు, మండల దేశం పార్టీ మాజీ అధ్యక్షులు మాతల గాంధీ, కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి భర్త లక్ష్మణరావు, చోడవరపు జోగినాయుడు, లోకేశ్వరరావు, పెద్దిన కులాశేఖరాల్వార్, వసప మాజీ సర్పంచ్ వలురౌతు వెంకటరావు, న్యాయవాది వి సుధాకరరావు కలిశారు వీరందరు మామిడికి మద్దత్తు ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు మామిడి అనుచరులు తెలియజేశారు. ఐతే వీరందరు కలమట ముఖ్య అనుచరులు కావడం గమనార్హం. ఇదిలా వుండగా వ్యక్తి ముఖ్యం కాదని పార్టీ ముఖ్యమని చెప్పేందుకు కుంటిభద్ర గ్రామంలో పలువురు ముఖ్య నేతల తో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పార్టీ గుర్తుకే మద్దత్తు ప్రకటించాలని నిర్ణయించి నట్లు తెలిసింది. ఈ సమావేశం రెండురోజులు వాయిదా పడింది. సుధీర్ఘ రాజకీయ నేపథ్యం గల కలమటకు రాజకీయ ఇబ్బందులు తలెత్తిన సమయంలో అండగా ఉంటామని చెప్పి ఒక్కరోజులో కొత్తూరు మండలంలో కలమట కు గుడ్ బై చెప్పేందుకు సిద్ధంగా ఉండడం గమనార్హం. పార్టీ టిక్కెట్ రాకపోవడం, చాపక్రింద నీరులా వున్న అసంతృప్తి బయటకు చెప్పలేక పోవడం, మాజీ ఎమ్మెల్యే కలమట తనయుడు వ్యవహారిస్తున్న తీరు బయటకు చెప్పలేక, వుండలేక కొనసాగుతున్నట్లు సమాచారం. ఏదేమైనా ఇటువంటి సమయంలో మామిడి కి మద్దత్తు ఇవ్వడమే మంచిదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది.

## గెడ్డవలసను కలసిన దేశం అభ్యర్థి మామిడి



**కొత్తూరు, మార్చి 26, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకర రావుని మంగళవారం పాతపట్నం దేశం అభ్యర్థి మామిడి గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అధిష్టానం టిక్కెట్ ఇచ్చిందని మద్దత్తు ఇవ్వాలని మామిడి కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. లబ్బవైసీపీ సర్పంచ్ ప్రతినిధి టి తులసీరావు కలిశారు. చంద్రబాబు తనకు టిక్కెట్ ఇచ్చారని పార్టీలకతీతంగా మద్దత్తు ఇవ్వాలని కోరారు. గూన భద్ర మాజీ సర్పంచ్ ప్రతినిధి లోతుగెడ్డ రవికుమార్, ఆయన సోదరులను కలిశారు. ముందు రోజు రాత్రి కొత్తూరు దేశం నేతలు సిహెచ్ లోకేశ్వరరావు, చోడవరపు జోగినాయుడు, పెద్దిన అమర్నాద్, టి తిరుపతిరావుతో సహా కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి భర్త లక్ష్మణరావు, వసప మాజీ సర్పంచ్ వలు రౌతు వెంకటరావు, న్యాయవాది వి సుధాకర రావును మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కూడ మామిడి మండలంలో పలువురు దేశం నేతలని కలిశారు, ఆయనవెంట వెలమల గోవిందరావు, దాసునాయుడు, వెంకటరమణ పాల్గొన్నారు.

## సిగ్నల్స్ లేని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి

### రిటర్నింగ్ అధికారి కల్పనకుమారి



**సీతంపేట, మార్చి 26, మేజర్‌న్యూస్:** పాలకొండ నియోజకవర్గంలో సిగ్నల్స్ లేని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటింగ్ సమాచారం నిమిత్తం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని రిటర్నింగ్ అధికారి కల్పనకుమారి అన్నారు. మంగళవారం సీతంపేట మండలంలోని సిగ్నల్స్ లేని పలు పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. దాసుగుమడ, పెద్ద తంకిడి, గుజ్జి, పెద్ద పల్లంకి, చిన్న పల్లంకి, బర్న పోలింగ్ కేంద్రాల్లో నెట్‌వర్క్ పరిస్థితిని పరిశీలించి, ఆయా పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని అన్నారు. అదే విధంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట తహసీల్దార్ మహేశ్వరరావు, ఆర్ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెూరుగా హుషారుగా నేటి నుంచి దాసన్న సైన్యం ఎన్నికల ప్రసారం

**పోలాకి, మార్చి 26, మేజర్‌న్యూస్:** జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు నరసన్నపేట అభ్యర్థి మాజీ డిప్యూటీ సి ఎం ధర్మాన కృష్ణ దాస్ ఎన్నికల శంఖారావాన్ని హెూరుగా హుషారుగా బుధవారం పూరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అనుచరుల్లోనూ పార్టీ శ్రేణుల్లో ఆనందం ఉల్లాసం కనిపిస్తుంది. 20 ఏళ్ల క్రిందట దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ధర్మాన కృష్ణ దాస్ నాటి నుంచి నేటి వరకు అనుక్షణం ప్రజలతో మమేకమై సాగుతున్నారు. నరసన్నపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ డిప్యూటీ సి ఎం గా నాలుగు సార్లు ఎం ఎల్ ఎ గా వింజయదంక మోగించిన ధర్మాన కృష్ణ దాస్ సి ఎం జగన్ ఆశీస్సులతో ఐదవ సారి నరసన్నపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలబడుతున్నారు. ఈనెల 27 వ తేదీ అనగా నేటి నుండి మబగాం గ్రామం నుండి ప్రారంభమైన ఎన్నికల ప్రచారం తలసముద్రం కొల్లివలస దీర్ఘాసి ముప్పిడి రాళ్లపాడు ఈదులవలస జంక్షన్ మీదుగా ఎన్నికల శంకరావం పూరిస్తున్నారు. ఈ మేరకు నియోజకవర్గంలోని ముఖ్య కేంద్రాల్లో వనవిష్ణుపురం గ్రామములో ఇప్పటికే సన్నాహక సమావేశాలు నిర్వహించారు. వైసిపి బి సి సెల్ జోనల్ ఇన్చార్జి యువ నాయకులు డాక్టర్ ధర్మాన




కృష్ణ చైతన్య సారధ్యంలో పార్టీ శ్రేణులన్నీ ఎన్నికల ప్రసారంలో పాల్గొనడానికి సంసిద్ధంగా ఉన్నారు. ధర్మాన కృష్ణదాస్ ఎన్నికల ప్రసారం దాసన్న సైన్యంలో రెట్టింపు ఉత్సాహాన్ని నింపి ఆనందాన్ని పంచు కుంటున్నారు. ఎన్నికలు ఎప్పుడైనా గెలుపు తీరాలకు చేరేది మేమే అంటూ ధీమా వ్యక్తం చేస్తూ రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. అభివృద్ధిలో దీటుగా రానున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో ఆత్మవిశ్వాసంతో వైసిపి శ్రేణులు ముందుకు దూసుకుపోతున్నారు.

సూర్య
పార్వతీపురం

# వాలంటీర్ వెంట ఎమ్మెల్యేగానే నిలుస్తా

## - వాలంటీర్లపై విషం కక్కే ప్రయత్నాలు దేనికి?
## - ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రశ్న



**పార్వతీపురం, మార్చి 26, మేజర్‌న్యూస్:** వాలంటీర్లను రాష్ట్రంలో భయభ్రాంతులకు గురిచేసి కనీసం వారి విధులను కూడా వారు చేసుకోకుండా ఇబ్బందికర పరిస్థితులను ఉద్దేశపూర్వకంగా తెలుగుదేశం జనసేన కూటమి నాయకత్వాలు పూనుకుంటున్నాయని పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆవేదన వ్యక్తం చేశారు. పార్వతీపురం నియోజకవర్గ పరిధిలోని వాలంటీర్ల వ్యవస్థ వెనక నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎల్లవేళలా తాను ఉంటానని ఎటువంటి విపత్తుల పరిస్థితులు విపక్షాల నుండి వచ్చిన అడ్డుకుంటానని భరోసా పలికారు. మంగళవారం ఉదయం వైఎస్ఆర్‌సిపి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ తీరును ఎండ కట్టారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ పలు సందర్భాల్లో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలని వాలంటీర్ల కిడ్నాప్ చేయిస్తున్నారన్న ఆరోపణలను తిప్పికొట్టారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ కరోనా కష్టకాలంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లి తమ ప్రాణాలను కాపాడుకుంటే వాలంటీర్లు తమ ప్రాణాలను వద్దీ ఇంటింటా సంక్షేమ పథకాలు వైద్య సేవలు అందించి ఘనత గడించాలని గుర్తు చేశారు ఈరోజు యాచకుడికి పింఛన్ అందిస్తున్నది ప్రభుత్వం అయినా ఆ యాచకుడిని గుర్తించేది మాత్రం ఒలంపిరే నన్న విషయాన్ని మర్చిపోకూడదని క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు సకాలంలో దళారీతనం లంచగొండితనం లేకుండా అందుతున్నాయి అంటే స్వల్ప జీతాలు తీసుకుంటున్న వాలంటీర్ల సేవా భరిత లక్షణమేనని అందుకు కారణంగా తెలియపరిచారు. తెదేపా పెద్దలు కొంతమంది వాలంటీర్ల నడుము విరగగొట్టాలని వ్యంగ్యస్త్రాలు వేస్తున్నారని ఆ వ్యవస్థ లేకపోతే ఈరోజు నిరుపేద సామాన్య బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిస్వార్థంగా అందుతాయని పునరాలోచించుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా రాజకీయ కుతంత్రాలను మాని వ్యవస్థలపై లేనిపోని ఆరోపణలు చేయడాన్ని మానుకోవాలని ఎమ్మెల్యే జోగారావు సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ ఫ్లోర్ మంత్రి రవికుమార్ సీతానగరం మండల పార్టీ నాయకులు బొంగురాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనలోకి రావు

**సీతంపేట/పార్వతీపురం, మార్చి 26, మేజర్‌న్యూస్:** ప్రవర్తనా నియమావళి అమలు కు ముందు పంపిణీ చేసిన లబ్ధిదారుల కార్డులు, నిర్మాణ శిలాఫల కాలు తదితర అంశాలలో ఉన్న ఫోటోలకు, పేర్లకు సంబంధించి ఎటువంటి జో క్యం అవసరం లేదని ఎన్నికల ప్రవర్తనా నియమావళి స్పష్టంగా తెలియ జే సిందని సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి మరియు పాలకొండ రిటర్నిం గ్ అధికారి కల్పనా కుమారి తెలిపారు. ఒక దినపత్రికలో మంగళవారం "కోడ్ పట్టదా?" అనే శీర్షికతో ప్రచురించిన వార్తపై రిటర్నింగ్ అధికారి స్పం దిస్తూ పాలకొండ నియోజకవర్గంలోని సీతంపేట గ్రామం, భామిని మండ లం కోటమానుగూడ గ్రామాలలో రక్షిత నీటి పథకం ట్యాంకులకు పార్టీ జెం డాతో పోలి ఉన్న రంగులను ఇంకా తొలగించలేదని, వీరఘట్టం మం డలంలోని చిట్టిపుడివలస పంట పొలాల్లో పాతిన సర్వే రాళ్లలో ముఖ్యమంత్రి పేరు కనిపిస్తున్నా వాటిని తొలగించ లేదని తెలియజే యడం జరిగిం దన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో కి రాక ముందు జరిగిన కార్యక్రమాలు ఎన్నికల కోడ్ ఉల్లంఘన క్రిందకు రావని తె లియజేస్తూ రక్షిత నీటి పథకం ట్యాంకులకు వేసిన రంగులు, భూ రక్ష సర్వే రాళ్లు ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు ఏర్పాటు జరిగినవని అన్నారు.

# పేదల పాలిట పెన్నిధి రాజన్న దొర



**సాలూరు, మార్చి 26, మేజర్‌న్యూస్:** గిరిజన శాఖ మంత్రి పి రాజన్న దొర పేదల పాలిటి పెన్నేది సాలూరు పట్టణ పరిధిలో పేదలకు ఉచితంగా ఒక్క రూపాయికి సుమారు వెయ్యి మంది లబ్ధిదారులకు పట్టణ సమీపాన చంద్రంపేట గ్రామం వద్ద పక్కా గృహాలు నిధులు మంజూరు చేయించి ఇల్లు నిర్మించి పేదలకు ఉచితముగా అందజేసిన ఘనత రాజన్న దొరదే లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ ఫీజు 500 రూపాయలు చెల్లించారు డబ్బులు లబ్ధిదారుడు ఖాతాల్లోకి జమ చేసి రూపాయకు 16 లక్షల రూపాయలు విలువగల ఇల్లును బహుమతిగా ఇవ్వడం జరిగింది మరియు పట్టణ ప్రాంతంలో పేదలకు 40 ఎకరాలు స్థలం కొనుగోలు చేసి చందంపేట గ్రామ సమీపాన జగనన్న కాలనీ 3000 మంది పేదలకు మంజూరు చేయించారు టిడికో ఇల్లుకు సాలూరు పట్టణము నుండి వేగావతి పంపు హౌస్ ద్వారా రిజర్వాయర్ ద్వారా తాగునీటి సౌకర్యము కల్పించారు టిడికో ఇల్లుకు సిసి రోడ్స్ విద్యుత్తు గ్రామ సచివాలయము సౌకర్యాలు కల్పించారు మురుగు నీటిని శుద్ధ జల కర్మాగారం ద్వారా నీటిని శుద్ధిచేసి రైతులు పంట పొలాలకు ఉపయోగపడే విధముగా కర్మాగారం నిర్మాణం చేశారు సాలూరు పట్టణ 29 వార్డులో తాగునీటి సౌకర్యం కోసం రాజన్న జల ధార పేరుతో రక్షిత మంచినీటి పథకాలకు ఎమ్మెల్యే అభివృద్ధి నిధులు మంజూరు చేశారు ప్రతి వార్డులో తాగునీరు సౌకర్యం కల్పించారు మురికివాడలో అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులతో సిసి రోడ్స్ కాలువలు నిర్మాణం చేయించారు సాలూరు పట్టణము మున్సిపల్ పాఠశాలలకు నాడు నేడు కార్యక్రమం ద్వారా నూతన భవనాలకు నిధులు మంజూరు చేయించారు సోమవారం మున్సిపాలిటీకి విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించారు సాలూరు పట్టణంలో సిహెచ్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఘనత రాజన్నది.

## శాస్త్రోక్త చండీహోమంతో
# 10 వారలు సంపూర్ణం



**మక్కువ, మార్చి 26, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలోగల శంబర గ్రామంలో కొలువై ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజనుల ఆరాధ్య దేవత, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి ఐన శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా జాతర ఆఖరివారం అనగా 10వ మంగళవారం 26/03/2024 దిన చండీహోమం శాస్త్రో క్తంగా మన్యం జిల్లా అధికారి డివ్వి ప్రసాద్ పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వివియస్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా 10 వారాలు జాతర సంపూర్ణం. విజయనగరం వాస్తవ్యులు ప్రముఖ ఋత్విక్కులు బ్రహ్మశ్రీ కప్పగంతుల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో చండీహోమం అత్యంత వైభవంగా నిర్వహించిరి. ముందుగా వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ శ్రీ పోలమాంబ అమ్మవారి ఉత్సవ మూర్తిని సింహాసనంపై ఆశీనులు గావించి, అనంతరం కుంకుమ పూజ, పంచామృతాభిషేకం జరిపించితిరి. తదుపరి చండీహోమం పూర్ణాహుతి కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన పిదప, మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా ఘనంగానే నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరిం చితిరి. ఈ కార్యక్ర మంలో యంపిటిసి తీళ్ల పోలినాయుడు, పూడి దాలినా యుడు, వెంకటరమణ, వసంతల భాస్కరరావు, ఇతర గ్రామ పెద్దలు సేవకులు పాల్గొన్నారు.

# టిడిపిణీ గెలిపించండి, రాష్ట్ర భవిష్యత్తు కాపాడండి

## పోలిట్ బ్యూరో సభ్యులు, టీడీపీ, జనసేన, ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సంధ్యారాణి



**మక్కువ, మార్చి 26, మేజర్‌న్యూస్:** మండలంలోని సన్యాసరాజపురం (మరిపివలస), చెముడు పంచాయితీల్లోగల పెద్దబంటు మక్కువ, పుల్లేరువలస, పాలికవలస, బురదగడ్డవలస, లింగడవలస గిరిజన గ్రామాల్లో "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమాన్ని పోలిట్ బ్యూరో సభ్యులు టీడీపీ, జనసేన, యన్డీఏ కూటమి యం యల్ ఏ అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి పరవేక్షణలో మండల అధ్యక్షులు గుళ్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా చెము డు గ్రామం నుంచి 50 కుటుంబాలు గొర్లె శ్రీరామ్, లక్ష్మాపాత్రుని త్రినాథ, పనస భాస్కరావు, కరణం సోమినాయుడు, చింతల ఈశ్వరరావు తదితరులు పార్టీలో చేరారు. వారికి సంధ్యారాణి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, యువత వచ్చి పూలవర్షం కురిపించి, హారతులతో ఘనస్వాగతం పలికారు. యువత మాట్లాడుతూ, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మమ్మల్ని పట్టించుకోవటం లేదని రోడ్లు, మంచినీటి సౌకర్యం, ఉపాధి, కల్పిస్తామని, చెప్పి నేటికీ కార్యరూపం దాల్చకుండ మోసం చేస్తున్నారని తెలిపారు. కొంతమంది మహిళలు, వృద్ధులు వచ్చి ఈ వేసవి కాలంలో నీటికొరత చాలా ఎక్కువగా ఉంటుందని, చాలా ఇబ్బంది పడుతున్నామని, మాకు అమ్మవడి రాలేదని, గొర్రెల లోన్లు, పింఛన్లు లేవని, గర్భిణీ స్త్రీలకు వైటిసీ ద్వారా మెరుగైన వైద్యం, పౌష్టిక ఆహారం అందించి తల్లి, బిడ్డలను క్షేమంగా ఇంటికి పంపించేవారని, టీడీపీ ప్రభుత్వంలో చాలా పథకాలు గిరిగోరు ముద్దలు, సంక్రాంతి కానుకలు, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీతో వాహనాలు, వడ్డీలేని రుణాలు మొదలగునవి ఇచ్చేవారని ఇప్పుడు అలాంటివి ఏమీ రావటం లేదని వారు తెలిపారన్నారు. ఆయా గ్రామాల నాయకులు కందుల గంగరాజు, అల్లు లచ్చయ్య, పల్లేరు శ్రీను, జనసేన నాయకులు రమేష్, బుడిసెట్టి గౌరీ, మింది సింహాచలం, పట్నాన మల్లేశ్వరరావు, అక్కాన తిరుపతి, గౌరీ నాయుడు, పెంట సత్యం తదితరులు పాల్గొన్నారు.

# 28న విద్యుత్కు అంతరాయం



**మక్కువ, మార్చి 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని 33/11 కేవి సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం ఈ నెల 28 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు అంతరాయం కలుగు తుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వివి కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నాడు అన్ని ఫీడర్లు కు విద్యుత్ అంత రాయంతో దుగ్గేరు, శంబర, మక్కువ, వెంకటభైరిపురం గ్రామాల్లో విద్యు త్‌కు అంతరాయం ఏర్పడుతుందని, గ్రామ ప్రజలు సహకరిం చగలరని ఆయన కోరేరు.

## పొలంబ అమ్మావారి పండుగ మహోత్సవం



తగరపువలస మేజర్ న్యూస్ మర్చి 26 : ఉత్తరాంధ్ర ఇలా వేల్పు అయ్యిన తగరపువలస మధుర సంగీవలస లో ఎన్ ఎచ్ రోడ్డు దగ్గర లో వెలిసిన మూడు అమ్మవారి గుడి పండు గా అంగరంగా జరిగింది. భక్తులు కోరిన కోరికలు కొంగు బంగారం తీర్చే అమ్మవారి గా ప్రసిద్ధి చెందిన ఈ ఉత్సవ మంగళ వాయిద్యాలు, తాళాలు, తప్పేడు గుళ్ళు, అమ్మవారి జాతర జరిగింది. భక్తులు కు అంతరాయం కలకుండా దేవాదాయ అధికారులు చర్యలు తీసుకోని నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ అంతరాయము లేకుండా భీమిలి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోని భక్తులు తోడ్పాటు అందించారు.

## నిరుపేద మృతునికి పిసిఎస్ ట్రస్టు అంతిమసంస్కారం



గాజువాక, మార్చి 26, మేజర్ న్యూస్:అందరూ ఉన్నా అభాగ్యునిగా జీవిస్తూ పారిశ్రామిక వాడలో ప్రాణాలు విడిచిన ఓ అభాగ్యునికి పివిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, జివిఎంసి 60వార్డు కార్పొరేటర్ పివి సురేష్ అన్నీతానై ఆఖరిమజిలీ నిర్వహించారు. ఇప్పటికే అనేక అనాథ మృతులకు సొంత ఖర్చులతో దహణసంస్కారాలు నిర్వహించిన ఆయన మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలలోనికి వెళితే పారిశ్రామిక ప్రాంతం కోరమండల్ ప్రాంతానికి చెందిన కోమటి అప్పలనాయుడు పరిసరప్రాంతాలలో యాచకత్వం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రక్తసంబంధీకులు ఎందరు ఉన్నా పట్టించుకునేవారు లేకపోవటంతో యాచకత్వమే అతనికి ఆసరాగా మారింది. ఈ నేపథ్యంలో ఇటీవల నడిరోడ్డుపై కొనఊపిరితో ఉన్న అప్పలనాయుడుని గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించి కేజీహెచ్ కు తరలించగా అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. రక్తసంబంధీకులు, బంధువులు ఉన్నా వారెవరూ దహనసంస్కారాలు నిర్వహించేందుకు ముందుకు రాకపోవడంతో మల్కాపురం పోలీసులు పివిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్టు వ్యవస్థాపకులు పివి సురేష్ కు సమాచారం అందజేశారు. ట్రస్టు సభ్యుల సహకారంతో మృతునికి చట్టప్రకారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని ఖననం చేసేవరకు పూర్తి బాధ్యతను తానే తీసుకున్న పివి సురేష్ అందరూ ఉన్నా ఒంటరిగా తనువు చాలించిన అభాగ్యుడికి అన్నీ తానై ఆఖరిమజిలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం శాంతిభద్రతల విభాగం ఎఎస్ఐ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ పతివాడ సతీష్,ట్రస్టు సభ్యులు రమేష్, శ్రీను, హరి, సతీష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యం నుండి త్వరగా కోలుకోవాలి

### - మాజీ టీడీపీ మహిళా అధ్యక్షురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, మార్చి 26 మేజర్‌న్యూస్:పార్టీలకతీతంగా కష్టమంటే పలకరించే ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తన ప్రత్యర్థి పార్టీకి గతంలో మహిళా అధ్యక్షురాలుగా చేసిన అన్నెంరెడ్డి వాణినీ ఏ.ఎన్ బీచ్ ఆస్పత్రిలో కలిసి పరామర్శించారు. కిడ్నీ డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మంగళవారం అన్నెంరెడ్డి వాణి నీ కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, మీరు మహిళా అధ్యక్షురాలుగా డైనమిక్ మహిళ నేతగా సేవలందించారని గుర్తు చేశారు. తననీ పరామర్శించిన ఎమ్మెల్యే



వాసుపల్లి గణేష్ కుమార్ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వాసుపల్లి తో పాటు ఏఎన్ బీచ్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ జహీర్ అహ్మద్ ఉన్నారు.

## ఈశ్వరి కు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలి



జి. మాడుగుల మేజర్ న్యూస్ . మర్చి 26.పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నాయకురాలు గిడ్డి ఈశ్వరి ను ప్రకటించాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళ వారం ఒక ప్రకటన ద్వారా అధిష్టానానికి విన్నవించారు. మంగళవారం తెదేపా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వంటల కొండలరావు అధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గిడ్డి ఈశ్వరి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజక వర్గం లో ఎంతో బలపడింది అని నేడు గెలిచే అవకాశం ఉన్న స్థానాన్ని పొత్తు కారణంగా వేరే పార్టీ కు కేటాయిస్తే గెలుపు కష్టంగా మారవచ్చని వారు అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమలిచిట్టి బాబు మాట్లాడుతూ అల్లూరి సీతారామ జిల్లా పాడేరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ చాలా బలంగా ఉన్నదని ఇక్కడ తెలుగుదేశం పార్టీ తరపున గిడ్డి ఈశ్వరి కు పార్టీ టికెట్ ఇచ్చినట్లయితే భారీ మెజారిటీతో గెలుస్తుందని కావున పొత్తుల్లో భాగమైనప్పటికీ తెలుగుదేశం పార్టీకి సీటు కేటాయించినట్లయితే తప్పకుండా గెలుస్తుందని దీనిని నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ , బిజెపి పెద్దలు ఆలోచించి గిడ్డి ఈశ్వర్ కి తెలుగుదేశం పార్టీ తరపున టికెట్ ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుముడు కళ్యాణం, మాజీ వైస్ ఎంపీపీ అంగణయిని సన్యసిన్నయుడు. ఎంపీటీసి లు అప్పారావు, వంజరి చిరంజీవి నాయుడు, కీడారి రమేష్, లకే రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

### బొత్స సత్యనారాయణ ను ఘనంగా సన్మానించిన యువజన విభాగం ప్రధాన కార్యదర్శి జిల్లా ఇల్లాపు వెంకట జగన్



ఆనందపురం మార్చి 26 మేజర్ న్యూస్:తగరపువలస లొ రహదారి ని ఆనుకొని ఉన్న %మీా=% ఫంక్షన్ హాలు లో భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ యంయల్ఏ అభ్యర్థి అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గం నాయకులు తో సమావేశం కి ముఖ్య అతిథిగా హాజరైన బొత్సా సత్యనారాయణ ను ఆయన కుమారుడైన బొత్సా సందీప్ ను విశాఖ జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి ఇల్లాపు వెంకట్ జగన్ ఘనంగా సన్మానించను రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో భీమిలి ఎమ్మెల్యేగా అవంతి శ్రీనివాసరావు విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ నీ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఈ సందర్భంగా తెలిపారు

## పైసా ఖర్చు లేకుండా గ్రామ స్థాయిలోనే కార్పొరేట్ వైద్యం



రావికమతం మార్చి 26 మేజర్ న్యూస్: పైసా ఖర్చు లేకుండా కార్పొరేటర్ స్థాయి వైద్యం గ్రామస్థాయిలో అందించడం పట్ల రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలో జెడ్. కొత్తపట్నంలో మంగళవారం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ని కే యం సురేఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 400 మంది వివిధ రకాల రోగులు ఈ శిబిరానికి తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ శరన్ కుమార్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సురేఖ రోగులకు వైద్య సాయం అందించారు. ఉచితంగానే మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాతాళ రామారావు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పునాది వంటిది

రావికమతం మార్చి 26 మేజర్ న్యూస్: ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని ఎండిఓ భానోజీరావు తెలిపారు . మండల కేంద్రం రైతు భరోసా కేంద్రంలో మంగళవారం ఎన్నికలు, ఓటు హక్కు, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు భాగస్వామ్యం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎండిఓ బానోజీరావు మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్య పాలనకు దేశంలో ఓటర్లు అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్లు అందరూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ పై ఓటు వేయడం పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రూప, వెలుగు ఏపీఎం దామోదర్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.




## నాటు సారాతో పట్టుపడ్డ వ్యక్తి అరెస్టు



రావికమతం మార్చి 26 మేజర్ న్యూస్ : నాటు సారా తయారుచేసి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసామని రావికమతం ఎస్సై ధనంజయ్ నాయుడు తెలిపారు. నాటు సారా నిర్మూలన లో భాగంగా గాలింపు చర్యలలో గుడివాడ పంచాయతీ పిల్లవానిపాలెంలో నాటు సారా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎం రాము 53 ఇంటిలో సోద 20 లీటర్ల నాటుసారా కనుగొనమన్నారు. దీనిని స్వాధీనం చేసుకొని రాముపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే తయారీ ఉపయోగించే 300 లీటర్ల బెల్లం పులుపు కూడ ధ్వంసం చేసామని ఆయన తెలిపారు

# ఎన్నికల నియమావళిని పాటించాలి: ఆర్వో అభిషేక్



అరకులోయ, మార్చి 26, మేజర్ న్యూస్:ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు విధిగా పాటించాలని అరకులోయ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హోదాలో పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సూచించారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల బరిలో దిగుతున్న అభ్యర్థులు, పలు పార్టీల ప్రముఖులతో ఆయన మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే ముందు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు క్యాంపెనింగ్ కోసం ఉపయోగించే వాహనాలకు సైతం రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకుంటే ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అనుమతి మంజూరు చేస్తామని, నియమ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదులు అందితే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వి.అభిషేక్ తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, తెలుగుదేశం, వైఎస్ఆర్ సిపి, జనసేన, సిపిఎం, సిపిఐ, బిజెపి, ఆమ్ ఆద్మీ పార్టీల నాయకులు, పలు పార్టీల అభ్యర్థులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జోరుగా కొనసాగుతున్న మలసాల భరత్ కుమార్ ఎన్నికల ప్రచారం.



అనకాపల్లి, మార్చి 26, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి మండలంలో గల తమ్మయ్య పేట, పెద్ద సంపత్ పురం, చిన్న సంపత్ పురం గ్రామాలలో అనకాపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించి మే నెల 13 వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే ఓటు వెయ్యాలని అభ్యర్థించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేశారని అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో కుల, మత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించడంతో ప్రజల సంపూర్ణ మద్దతు వైఎస్ఆర్సిపి కి ఉందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లి బాబు, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, గంగుపాం నాగేశ్వరరావు, మొల్లేటి శివాజీ, నీలకంఠం ఎస్ లక్ష్మి, మర్రిపల్లి శోభ, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నిర్మాణానికి నోచుకోని కమలబంద బీటీ రోడ్డు

## సుమారు ఐదేళ్లు గడుస్తున్న ప్రారంభం కానీ పనులు



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:– మారుమూల గిరిజన గ్రామాల్లో రవాణా సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం లక్షలాది రూపాయలు నిధులు మంజూరు చేసిన స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణ పనులు జరగకపోవడంతో గిరిజనులకు రవాణా కష్టాలు తప్పడం లేదు. మండలంలోని సొవ్వ పంచాయితీ కమలబంధలో బిటి రోడ్డు నిర్మాణానికి గత 2019లో నిధులు మంజూరైన ఇప్పటికీ సుమారు ఐదేళ్లు గడుస్తున్న రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించక పోవడమే నిదర్శనంగా చెప్పవచ్చు. సొవ్వ రోడ్డు జంక్షన్ నుంచి ఆ గ్రామానికి సుమారు కిలోమీటర్ దూరం ఉంటుంది.ప్రస్తుతం ఆ గ్రామంలో మట్టి రోడ్డు ఉన్నప్పటికీ వర్షాకాలంలో రోడ్డు అంతా బురదమయంగా మారుతుండడంతో రవాణా సౌకర్యానికి ఆ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు ఆటోలు, ద్విచక్ర వాహనాలను ఉపయోగిస్తున్నారు. వర్షాకాలంలో రోడ్డుపైన బురద పేరుకుపోయి ఉంటుండడంతో వాహనాలు జారిపోతూ పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ గ్రామస్తులు అంటున్నారు. పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను చేపట్టకుండా నిలిపేశారు. రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి కమలబందలో మంజూరైన నిధులతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి రవాణా కష్టాలు తీర్చాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

# బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



ఆరిలోవ, మార్చి 26, (మేజర్ న్యూస్ ) జీవీఎంసీ 9 వ వార్డు సింహాగిరి కాలనీ నుండి 12వార్డు సాయిబాబా గుడి వరకు కొండవాలు ప్రాంతం లో మంగళవారం విశాఖ తూర్పునియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం 9 వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కి ఓటు వేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్య మంత్రి చేసి రాష్ట్ర అభివృద్ధి తోడ్పడుతారని అన్నారు. ఈకార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, 9వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ , వార్డు ప్రధానకార్యదర్శి గెడ్డవలస వెంకట్రావు, నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులు బాదరు బాలరాజు, 12వ వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, 12 వార్డు అధ్యక్షులు గాడి సత్యం, విశాఖజిల్లా పార్లమెంటు కార్యదర్శులు ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, బట్టాన రాంబాబు నాయకులు, కార్యకర్తలకు పాల్గొన్నారు.

# కొణతాల రామకృష్ణకి విశ్వబ్రాహ్మణ సంఘం మద్దతు



అనకాపల్లి, మార్చి 26, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణం గవరపాలెం కొణతాల సుబ్రహ్మణ్యం కళ్యాణ మండపంలో అనకాపల్లి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణకి విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు కిలారి శ్రీనివాసరావు, బాబి, ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ పెద్దలందరూ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని, తద్వారా మా సంఘంలో ఉన్న సమస్యలన్నీ పీలా గోవింద్, కొణతాల రామకృష్ణ ద్వారా పరిష్కరించుకుంటామని తెలిపారు. అనంతరం కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘం అంటే భగవంతుడు సేవకి, మన కుటుంబాల్లో జరిగే పెళ్లిళ్లకి బంగారం, వెండితో తయారుచేసే కార్మికులని, అలాగే కార్పెంటర్స్ గా మీరు జీవనం సాగిస్తున్నారని మీ కుటుంబాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలు, మీకు అందేలా కృషి చేస్తానని, ఇల్లు లేని ప్రతి ఒక్కరికి వచ్చే ప్రభుత్వంలో మీ అందరికీ ఇల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. మీ సంఘంలో ఉన్న సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరిస్తానని తెలుపుతూ, మీకు వచ్చే ప్రభుత్వంలో దేవాలయాల్లో అవకాశం ఉన్నంతవరకు నామినేటెడ్ పోస్టులు కూడా వేస్తామని తెలియజేశారు. అనంతరం వేదిక మీద ఉన్న సభ్యులందరూ గాజు గ్లాస్ చూపిస్తూ మన గుర్తు గాజు గ్లాస్, మన అభ్యర్థి కొణతాల రామకృష్ణ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్, బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర, సంఘ పెద్దలు వానపల్లి కోటేశ్వరరావు, పెదబాబు, ఎందుకుర్తి అప్పలరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాదంశెట్టి నీలా బాబు, బొడ్డేడ జోగు నాయుడు, కొణతాల అప్పలరాజు, బద్దపు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీలు పట్టివేత



పరవాడ మార్చి 26 మేజర్ న్యూస్ అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న మూడు క్వారీ లారీలను ఘనులు శాఖ అధికారులు పట్టుకున్నారు. సోమవారం రాత్రి పెదముషిడివాడ నుంచి తరలించి లంకెలపాలెంలో అన్ లోడ్ చేస్తుండగా మైన్స్ అధికారులు తనికీ చేసారు. వారి వద్ద ఎటువంటి పత్రాలు లేకపోవడంతో ఆ లారీలను మంగళవారం ఉదయం పరవాడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మండలంలో గత కొంతకాలంగా అక్రమ గ్రావెల్ తవ్వకాలు పెరిగిపోవడంతో అధికారుల తీరుపై పలు విమర్శలు రావడంతో తూతూ మంత్రంగా అధికారులు చర్యలు చేపట్టి లారీలు పట్టుకున్నారు. గనుల శాఖ అధికారులు పరవాడ మండలంలో రాత్రి సమయంలో నిఘా ఏర్పాటు చేసినట్లయితే అనేకచోట్ల భారీగా గ్రావిల్ దొంగలు బయటపడే అవకాశం ఉంది. ఈ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అక్రమ గ్రావిల్ తవ్%ా

# పది పరీక్ష కేంద్రాల ఏర్పాట్లను పర్యవేక్షించిన ఏడీ ఎస్పీ వి.సత్యనారాయణ రావు.

అనకాపల్లి, మార్చి 25, మేజర్ న్యూస్: ఎస్.ఎస్.సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ – 2024 మార్చి 26న వ్రాత పరీక్ష జరుగుతున్న ధర్మవరం జడ్పీ హైస్కూల్, ఎస్.రాయవరం మండలం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ వి.సత్యనారాయణ రావు. తెలిపారు. అదనపు ఎస్పీ వెంట ఎస్.రాయవరం ఎస్సై విభీషన్ రావు పాల్గొన్నారు.

సూర్య 17వ
విజయనగరం

# పూర్తికాని సచివాలయాల భవంతులు

## చాలీచాలని పంచాయితీల గదుల్లో అరకొర సేవలు

**పూసపాటిరేగ, మార్చి 26, మేజర్‌న్యూస్:** మండలంలోని 22 సచివాలయాల గాను 17 సచివాలయ భవంతులు నిర్మాణాల పూర్తయి ప్రారంభోత్సవాలు చేసి సేవలు అందిస్తుండగా నాలుగు సచివాలయ భవం తులు మాత్రం నిర్మాణాల పూర్తిగాకపోవడంతో పౌర సేవలకు తీవ్ర విఘాతం ఏర్పడుతుంది. వైకాపా ప్రభుత్వంలో గ్రామ సచివాలయ వ్యవస్థ మానస పుత్రికగా వైకాపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని 5,000 జనాభా ఉన్న పంచాయతీల్లో గ్రామ సచివాలయ భవంతులను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు. మొదటిలో సచివాలయాల భగవంతుడు లేకపోవడం వల్ల పంచాయతీ కార్యాలయాల్లోనే సిబ్బంది పౌర సేవలను అందించేవారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా ఒక్కో సచివాలయ భవనానికి రూ. 45 లక్షలు వరకు నిధులు కేటాయించడంతో 22 సచివాలయాల భవంతులతో గాను 17 పూర్తి చేసి వాటిని ప్రజాప్రతినిధుల ద్వారా ప్రారంభోత్సవాలను నిర్వహించి పౌర సేవలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.



మిగిలిన ఐదు సచివాలయ భవనాలైన వెంపడం, పతివాడ, చనిమెళ్ళ, చింతపల్లి 1, 2 భగవంతుల నిర్మాణాలు మాత్రం గుత్తేదారులు పూర్తి చేయకపోవ డంతో అయా గ్రామాల పౌర సేవలు పంచాయతీ కార్యాలయాల్లోని కొలువుతీరు తున్నాయి. గ్రామ సచివాల యాల సిబ్బంది కూడా ఇరుకు బదుల్లోనే పౌర సేవలో అందించడం ఇబ్బందిక రం గా మారిం ది.. తాజాగా ఎన్నికల కోడ్ కూ డా రావ డంతో ఒకవేళ బలవంతులను పూర్తి చే యాల్సి ఉన్నప్పటికీ కొత్త భవంతుల లోకి ఆయా సచివాలయ వ్యవస్థకు చెందిన సిబ్బంది వెళ్లే పరిస్థితి లేకపో వడంతో భగవంతుల నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. రానున్న కొత్త ప్రభుత్వంలోనైనా భవంతల పూర్తయితాయ సందేహం వ్యక్తమవుతోంది.

# రక్తదానం చేసిన రామ్ చరణ్ యువత



**చీపురుపల్లి, మార్చి 26, మేజర్‌న్యూస్:** గ్లోబల్ స్టార్ రాంచరణ్ 27న జన్మది నోత్సవం సందర్భంగా మంగ ళవారం రామ్ చరణ్ యువత ఆధ్వర్యంలో స్థాని కంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో 30 మంది పాల్గొనగా 25 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్య క్రమా న్ని లయన్స్ క్లబ్ ప్రతినిధి బెల్లాన వంశీ ప్రారంభించారు. మెగా ఫ్యా మిలీ అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్య క్రమం మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం నాయకులు ఎస్ వి జి శ్రీనివాసరావు, కింతలి మధు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గరివిడి మెగాస్టార్ చిరంజీవి అభిమానులు రమణ, స్వామి నాయుడు పాల్గొన్నారు.

## గొల్లపేరంటాలు అమ్మవారి యాత్ర

# ఆదాయం రూ.2.51 లక్షలు



**చీపురుపల్లి, మార్చి 26, మేజర్‌న్యూస్:** మండలంలోని మెట్టపల్లి గ్రామం నందు వేంచేసియున్న శ్రీ గొల్ల పేరంటాలు అమ్మవారి దేవాలయము నందు 49 వ వార్షిక జాతర సందర్భముగా 21 నుండి 26 వరకు రూ.251738 ఆదాయం వచ్చింది. గజపతినగరం గ్రూపు దేవాలయముల కార్యనిర్వాహణాధికారి కె. శ్రీరామ్, గ్రామ పెద్దలు సమక్షంలో హుండిలను తెరచి లెక్కించగా రూ.251738 లు వచ్చినట్టు కార్యనిర్వాహణాధికారి జి.శ్రీనివాస్ తెలిపారు.

# దొంగ మస్తర్లు నిరోధించాలి



**రామభద్రపురం, మార్చి 26, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పలు అవకత వకలు జరుగుతున్నాయని తెలుగుదేశం నాయకుడు నరసాపురం సర్పంచ్ కోట వెంకట నాయుడు తెలిపారు ఈ మేరకు మంగళవారం ఎంపీడీవో ఈశ్వరమ్మకు వినపత్రం ఇచ్చారు వంద రోజులు పని పూర్తయినప్పటికీ కొంతమందికి మేట్ మస్తర్లు వేస్తున్నారని తెలిపారు అలాగే ఎక్కడకు ఫీల్డ్ అసిస్టెంట్ రాకపోవడంతో అధికార పార్టీకి చెందిన మేట్‌ఎన్నో అవకతవకలుకు పాల్పడుతుందని తెలిపారు దీనిపై ఎంపీడీవో ఈశ్వరమ్మ మాట్లాడుతూ ఏపీవోను గ్రామంలోకి పంపించి పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చారు.

# విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను మరింత మెరుగు

## పరచాలి, ఎంఈఓ ప్రసాదరావు



**వంగర, మార్చి 26, మేజర్‌న్యూస్:** విద్యార్థుల సామర్థ్యాలు మరింతగా మెరుగు పడేటట్లు పెంపొందించటానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రేగిడి ఆమదాల వలస మండలం విద్యాశాఖాధికారి ఒన్ ప్రసాదరావు సూచించారు. మంగళ వారం నాడు ఉదయం విశాఖపట్నం అర్ జెడి ఆదేశాల మేరకు ఆయన వంగర మండలంలోని అరసాడ ఎంపీపీయస్ ఒన్ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోనే అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మూడు,నాలుగు,ఐద వ తరగతుల విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన టీచింగ్ రైట్ లెవెల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. లెర్న్ ఏ వర్డ్ ఏ "దే"అమలు చేస్తున్నారు కానీ, సెంటెన్స్ రూపంలో ఉపయోగాన్ని మరింతగా అమలు చేయలేదనీ, మరింతగా అమలు చేయాలని సూచించారు. ఎక్కువ మంది విద్యార్థులకు రీ ఓరియెంట్ ఇన్‌స్ట్రక్షన్ మెరుగైన అభ్యాస అవకాశాలను అందించిందన్నారు. వయస్సు లేదా గ్రేడ్ కంటే అభ్యాస స్థాయిల ఆధారంగా పిల్లలను సమూహపరచడంబీ ఆకర్షణీయమైన బోధన,అభ్యాస కార్యకలాపాల శ్రేణిని ఉపయోగించడం,పాఠ్యాంశాలపై కాకుండా పునాది నైపుణ్యాలపై దృష్టి పెట్టడం అవసరమన్నారు. విద్యార్థుల పురోగతిని ట్రాక్ చేయడం, ప్రభుత్వ వ్యవస్థల్లో అమలు చేయబడినప్పుడు, ప్రభుత్వ వ్యవస్థలో భాగమైన గురువుల ద్వారా ఉపాధ్యాయులకు బలమైన విద్యాపరమైన మద్దతు లభించేలా ప్రథమ్ సహాయం చేస్తుందన్నారు. కొనసాగుతున్న, ఆన్‌సైట్ పర్యవేక్షణ, మద్దతు, అలాగే పాఠశాల వ్యవస్థలోని వివిధ స్థాయిలలో సమీక్షలు, అన్నీ ప్రోగ్రామ్ ప్రభావానికి దోహదం చేస్తాయన్నారు. గత పదిహేనేళ్లుగా జే – పాల్‌అనుబంధ పరిశోధకుల యాదృచ్ఛిక మూల్యాంకనాల శ్రేణి, బాగా అమలు చేయబడినప్పుడు స్థిరంగా అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తుందని, కఠినంగా మూల్యాంకనం చేయబడిన విద్యా కార్యక్రమాలలో కొన్ని అతిపెద్ద అభ్యాస లాభాలకు దారి తీసిందని చూపించిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఎస్.అప్పలనాయుడు, సీ అర్ ఎం టి ఎం. గణపతిరావు, వై .మురళీకృష్ణ మాస్టారు హాజరయ్యారు.

# ఆస్తి పన్నులో వసూలు వేగవంతం చేయాలి

## : మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, మార్చి 26, మేజర్‌న్యూస్:** పట్టణం లో ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి సిబ్బంది ని ఆదేశించారు.ఈ మేరకు మంగళవారం కమిషనర్ చాంబర్లో సంబంధించిన అధికారులు, సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పురపాలక సంఘ కార్యాలయంలో ఆస్తి పన్నుల వసూళ్లలో వెనుకబడి ఉన్న కంచర వీధి, ఫూల్ బాగ్, కుమ్మరివీధి, రావువారి వీధి మరియు మల్లమ్మపేట సచివాలయాల అందరూ సెక్రటరీలు, సచివాలయాలు ఇన్చార్జులు, నోడల్ ఆఫీసర్లతో ఆస్తి పన్ను కొళాయి పన్ను మరియు ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లపై సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకను ఐదు రోజులే ఉన్నందున కలెక్షన్లు వసూళ్లపై వేగం పెంచాలని, ఆస్తి పన్ను పై వడ్డీ మాఫీ ఉన్నందున ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలని, శెలవు రోజులు అయినప్పటికీ తే. 29.03.2024 (గుడ్ ఫ్రై డే) మరియు తే. 31.03.2024 (ఆదివారం) సైతం పురపాలక సంఘ కార్యాలయంలో పన్ను వసూళ్ల కౌంటర్ అందుబాటులో ఉంటుందన్న విషయం ప్రజల్లోకి తీసుకు వెళ్లి శతశాతం పన్నులు వసూళ్ళు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# తెలుగు దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బేబినాయనకు ఘన స్వాగతం



**బొబ్బిలి, మార్చి 26, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) కు ఆరవ వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ మేరకు మంగళవారం బేబీ నాయనా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణ ప్రజలు, వృద్ధులు, యువత నుంచి బేబీ నాయనా కు అపూర్వ స్వాగతం లభించింది. అడుగు అడుగునా బేబీ నాయనా నుదుట కుంకుమ తిలకం దిద్ది, హారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం బేబినాయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ, బిజెపి, జనసేన కూటమి ని గెలిపించాలని కోరారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలు పడుతున్న ఇబ్బందులు ను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం పలువురు బేబీ నాయనా కు తమ మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షుడు గిరడ అప్పలస్వామి, కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు, సుంకరి సాయిరమేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అచ్చెన్న జన్మదిన వేడుకలు



**మెలియాపుట్టి, మార్చి 26, మేజర్‌న్యూస్:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు 53వ జన్మదిన వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు మెలియాపుట్టి మండలంలోని దేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్కు కట్ చేశారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ప్రజలకు సేవలందించి వారి మన్ననలు పొందిన అచ్చెన్నా యుడు గొప్ప నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సలాన మోహన్ రావు, నంబాల వెంకటరావు, దుక్క జోగారావు, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాడంగి పోలమ్మ పండగ



**బాడంగి, మార్చి 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బాడంగి పోలమ్మ గ్రామ దేవత పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు మధ్యాహ్నం పరదేశమ్మ అమ్మవారి ఘటాలను తిరు వీధి లో తిరుగుతూ పరదేశమ్మ అమ్మవారి గుడి వరకు వెళ్లి భక్తులు మొక్కలను చెల్లించుకున్నారు రాత్రి సాంప్రదాయ ప్రకారంఉజ్జీలు బళ్ళు తిరువీధుల్లో తిరిగాయి భక్తులు చీరలను చూపుతూ మొక్కులను చెల్లించుకున్నారు అదేవిధంగా 27వ తేదీన బుధవారం అనుపోత్సవంతో పండుగ ముగుస్తుంది అని బాడంగి పోలమ్మ గ్రామదేవత కమిటీ వారు, జడ్పిటిసి రామారావు గ్రామ ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు సర్పంచు కండి రమేశ్ లు తెలిపారు.

## డౌన్ సిండ్రోమ్ వ్యాధికి మేనరిక వివాహాలే కారణం

### ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు



**రావికమతం, మార్చి 26, మేజర్‌న్యూస్:** మేనరిక వివాహాలలో సంతానం డౌన్ సిండ్రోమ్ వ్యాధి కి గురయ్యే అవకాశం ఉందని మేడివాడ హైస్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మినాయుడు తెలిపారు. ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం సందర్భంగా హైస్కూల్లో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ వ్యాధి అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రోమోజోములు సమతుల్యత లోపించడం వలన డౌన్ సిండ్రోమ్ వ్యాధితో పిల్లలు పుడతారు అన్నారు. మేనరిక వివాహాలు, 35 సంవత్సరాల తర్వాత గర్భం దాల్చిన వారి సంతానం ఈ వ్యాధికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి నయమయేందుకు ఇంతవరకు మందు లేదన్నారు. శారీరిక ఎదుగుదల నశించడం, ఏదో ఒక అవయవం వాస్తవ విరుద్ధంగా పెరగ డం ఈ వ్యాధి లక్షణాలు అన్నారు. ఇటువంటి వ్యాధిగ్రస్తులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ వ్యాధికి నివారణ ఒకటే మార్గమని తెలిపారు.

# వైసీపీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలి

## రామబద్రపురం మండల వైసీపీ కార్యకర్తలు సమావేశంలో ఎమ్మెల్యే శంబంగి,ఎంపీ బెల్లాన



**రామభద్రపురం, మార్చి 26, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బారి మెజారిటీ లక్ష్యంగా పక్కా ప్రాణలీకతో ముందుకు వెళ్లాలని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ గారు పిలుపునిచ్చారు. మంగళవారం రామభద్రపురం మండలం భూసాయి వలస గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తలు సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని ఈ పథకాలను ప్రతి ఒక్కరూ విస్తృత స్థాయిలో ప్రచారం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశానికే దిక్సూచిగా మారారని పేర్కొన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకి తగిన గుర్తింపు ఉంటుందని ఎవరు అపోహలుకు లోబడి ప్రవర్తించకూడదని సూచించారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్ శంబంగి వేణుగోపాలనాయుడు, జిల్లా జెసిఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్, ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు జడ్పిటిసి అప్పికొండ సరస్వతి, మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మంనాయుడు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు,మండల జెసిఎస్ కన్వీనర్ చింతల సింహాచలం, మండల యువత అధ్యక్షుడు ఏకనాథ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పైడిరాజు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో పలువురి చేరిక



**గొలుగొండ, మార్చి 26, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం సీహెచ్.నాగాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నుండి 10 కుటుంబాలు వైసీపీలో చేరాయి. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్ యలమంచిలి రఘుచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యాత్మక గ్రామాలలో కవాతు నిర్వహించిన పోలీసులు



**లక్కవరపుకోట, మార్చి 26, మేజర్‌న్యూస్:** మండలం లో సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యం లో కిట్టన్నపేట , గొల్జామ్ చందులూరు, గేదెలవాని పాలెం గ్రామాలలో సి ఐ ఉపేంద్ర ఎల్ కోట ఎస్ ఐ గోపాల రావుల అద్వర్యంలో కేంద్ర బలగాలు పోలీస్ కవాతు నిర్వహించాయి ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతు ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు వివిధ పార్టీల నాయకులూ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని ఎన్నికలు ముగిసేంత వరకు ఎటువంటి ఘర్షణలకు వివాదాలకు గొడవలకు పాల్పడిన వారి పై కేసులు నమోదు చేస్తామన్నారు ప్రశాంతముగా ఎన్నికలు నిర్వహించేందుకు అందరు సహకరించాలని శాంతి భద్రతలకి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు డబ్బు మధ్యము పంపిణీ వంటి పనులకు పాల్పడ కూడదు అని నిరంతర నిఘా వుంటుదని హెచ్చరించారు ఓటర్లు అందరు ఎటువంటి ప్రలోభాలకు లొంగ కుండ ప్రశాంతంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేసారు.

## 11 మద్యం బాటిళ్లు పట్టివేత



**గొలుగొండ, మార్చి 26, మేజర్‌న్యూస్:** 11 లిక్కర్ క్వార్టర్ బాటిళ్లతో ఒక వ్యక్తిని అరెస్టు చేశామని గొలుగొండ ఎస్సై కృష్ణారావు తెలిపారు. మండలంలోని యర్రవరం గ్రామంలో బెల్టు షాపు పై దాడి చేశామన్నారు. దీంతో 11 లిక్కర్ క్వార్టర్ బాటిల్స్‌తో అమరాపల్లి వెంకటరమణను పట్టు కొని అరెస్టు చేశామన్నారు.

## కొత్తఎల్లవరంలో పోలీసుల పల్లెనిద్ర కార్యక్రమం



**గొలుగొండ, మార్చి 26, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం కొత్త ఎల్లవరం గ్రామ రామాలయం వద్ద సోమవారం రాత్రి నర్సీపట్నం రూరల్ సిఐ హరి, గొలుగొండ ఎస్సై కృష్ణారావు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత మైన వాతా వర ణంలో జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ నిబం ధనలు పాటించాలని చెప్పారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు.

## టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు



**మాకవరపాలెం, మార్చి 26, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం బూరుగుపాలెం శివారు రామరాయుడుపాలెం గ్రామంలోని టీడీపీ పార్టీకి చెందిన 20 కుటుంబాలు మంగళవారం వైసిపిలో చేరాయి. ఈ మేరకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, నాయకులు పాల్గొన్నారు.

# 10 మద్యం బాటిళ్లు పట్టివేత



గొలుగొండ, మార్చి 26, మేజర్‌న్యూస్: మండలంలో చోద్యం గ్రామంలో బెల్టు షాపు పై దాడి చేసి 10 క్వార్టర్ బాటిళ్లను స్వాదీనం చేసుకున్నామని ఎస్ఈబీ ఎస్సై రహీం తెలిపారు. దీంతో చిక్కాల అప్పలరాజుపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే అచ్చియ్యపేట గ్రామంలో సారా తయారీ స్థావరంపై దాడి చేసి 600 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశామని తెలిపారు.

# ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభం



మాడుగుల, మార్చి 26, మేజర్‌న్యూస్: ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభాలతో ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాడుగుల హైస్కూల్ కాలనీ ఆర్అండ్‌బి రోడ్డును ఆను కొని ఉన్న పాత విద్యుత్ స్తంభం పక్కకు ఒరిగిపోయి ప్రమాదాన్ని పొంచి ఉంది. ఈ రోడ్డు మార్గం గుండా నిత్యం ఆర్టీసి బస్సులు, కార్లు ద్విచక్ర వాహనాలు తదితర వాహనాలు తిరుగుతుంటాయి. వందలాది మంది నిత్యం ప్రయాణిస్తుంటారు. అయితే ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ విద్యుత్ స్తంభం పక్కకు ఒరిగిపోయి గాలులు వీస్తే నేలను తాకే ప్రమాదం ఉంది. ఈ స్తంభానికి పలు వీధులకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ తీగలు ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్ శృఖ అధికారులకు సిబ్బందికి సమస్యను వివరించినా పట్టించుకోలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గెలిచే అభ్యర్థికే టికెట్ ఇవ్వాలంటూ ర్యాలీ




మాడుగుల, మార్చి 26, మేజర్‌న్యూస్: మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ పై పునరాలోచన చేయాలని గెలిచే అభ్యర్థి గవిరెడ్డి రామానాయుడుకు టికెట్ ఇవ్వాలని మాడుగులలో మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ టికెట్ గెలిచే అభ్యర్థికి కాకుండా నాన్ లోకల్ వ్యక్తి కి టికెట్ ఇవ్వడం సరైంది కాదన్నారు. దీనిపై చంద్రబాబునాయుడు పునరాలోచించి మాడుగుల టికెట్ రామానాయుడుకి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, కార్యదర్శి, సర్పంచ్, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘ నాయకులు 29 పంచాయతీల ముఖ్య నాయకులు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇంచార్జిలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# ఐదు ఎకరాల జీడితోట దగ్ధం



మాడుగుల, మార్చి 26, మేజర్‌న్యూస్: మాడుగుల మండలం జాలంపల్లి పంచాయతీ గొప్పూరు గ్రామం కురచా పంటారావు, బోయిన గుందిరాజులకు చెందిన ఐదు ఎకరాల జీడితోట ప్రమాదవశాత్తు కాలిపోయింది. దీంతో లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించింది. వీరు నిరుపేద కుటుంబం ఎస్టి కులాల వారు వీరికి ఆర్థికంగా చేయూతను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దీనిపై హార్టికల్చర్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వాళ్లు స్పందించి పరిశీలన జరిపి వారికి ఆర్థికంగా న్యాయం చేయాల్సిందిగా కోరారు.

## ఎన్నికల ఏర్పాటల్లో అలసత్వం ప్రదర్శించరాదు



రామభద్రపురం, మార్చి 26, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల లో అధికారులు అలసత్వం చోపురాదని విఆర్వో సబ్ కలెక్టర్ సాయిశ్రీ తెలిపారు మంగళవారం కంటికి తారాపురం పోలింగ్ స్టేషన్లోను ఆమె పరిశీలించారు పోలింగ్ స్టేషన్ వద్ద తాగునీరు విద్యుత్ సౌకర్యం వంటి వాటపై ఆరా తీశారు అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లను పక్కాగా అమలు చేయాలని కోడ్ ఆఫీస్ కాంటాక్ట్ కు ఉల్లంఘించకుండా చూడాలని ఆదేశించారు ఈ ఈకార్యక్రమంలో తాసిల్దార్ ఆకుల సులోచన రాణి కొట్టక్కి గ్రామ పంచాయితీ పదాల భాస్కరరావు కంటికి వీఆర్వో హరిబాబు పాల్గొన్నారు.

## గిరిజన గూడలలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



మెలియాపుట్టి, మార్చి 26, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల లో పాతపట్నం నియోజకవర్గము నుండి వైసీపీ ఎమ్మెల్యేగా మరోసారి తనను గెలిపించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. మంగళవారం మెలియాపుట్టి మండలం ఎత్తయిన కొండల కేరాసింగి, చందనగిరి, గూడ గిరిజన గూడలలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనుల అభివృద్ధి కొరకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేస్తూ గిరిజన గ్రామాలు అభివృద్ధి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించారన్నారు.వైసీపీ పాలనలో గిరిజనులకు పోడు పట్టాలిచ్చి గిరిజన రైతులకు రైతు భరోసా కల్పించిన మహానేతకు గిరిజనులు అండగా నిలవాలని కోరారు. గిరిజనులతో మమేకమై కరచాలనం చేస్తూ కరపత్రాలు అందించారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి తనను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో జడ్పిటిసి గూడ ఎండయ్య, పిఏసిఎస్ అధ్యక్షులు బాలరాజు, భాస్కర్ దాస్, పి జయముని రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి



పాతపట్నం, మార్చి 26, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఎన్నికల అధికారి ఎం. అప్పారావు ఆధ్వర్యంలో ఓటు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు.స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హాక్కు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వి వీ ప్రసాద్ రావు , రెవెన్యూ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అమల్లో ఉన్న దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ
# సంఘటనలు జరగకుండా చూడాలి
## ఎంపిడిఓ రవికుమార్



బొబ్బిలి, మార్చి 26, మేజర్‌న్యూస్: ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బొబ్బిలి మండలంలో ఎంసిసి ,ఎఫ్ ఎస్ టిలు ఎంపీడీవో, ఈవో ఆర్డి అల్లు భాస్కరరావు జగన్నాధపురం, అలజంగి,కారాడ గ్రామాలు పర్యటన చేసి తనిఖీ చేయడమైనది.అనంతరం ఎక్కడ అవాంచనీయ సంఘటనలు జరగ కుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.వీరి వెంట పంచా యతీ కార్యదర్శి నారాయణ రావు,పోలీసు డిపార్ట్మెంట్ వారు కూడా పాల్గొన్నారు.

# ప్రచారాలకు అనుమతులు తప్పనిసరి

**- అనుమతులు లేకుండా ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తే ఎఫ్.ఐ.ఆర్. నమోదు**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ వెల్లడి**



శ్రీకాకుళం, మార్చి 26, మేజర్‌న్యూస్: జిల్లాలోని ఆయా నియో జకవర్గాల్లో నిర్వహిస్తున్న వివిధ రాజకీయ పార్టీల ప్రచారాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ వెల్లడించారు. అనుమ తులు లేకుండా ఎన్నికల ప్రచారాలు చేపడితే ఎఫ్.ఐ. ఆర్. నమోదు చేస్తామన్నారు. జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు, ఎంసిసి అధికారులు, నోడల్ అధికారులు, కంట్రోల్ రూమ్ అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో మంగళవారం ఆయన తెలిపారు. నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న సమావేశాలకు, లౌడ్‌స్పీకర్లకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. తాత్కాలికంగా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినా, ప్రచారాలకు వినియోగించే వాహనాలకు, వీధుల్లో నిర్వహించే సమావేశాల లౌడ్‌స్పీకర్స్, సభా వేదిక / బారీకేడ్ లు ఏర్పాటు చేసినా, అంతర్జిల్లాలలో తిరిగే వాహనాలు, ఇంటింటా ప్రచారానికి, ర్యాలీలకు అనుమతులు తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు ఒక వాహనానికి నియోజకవర్గంలో తిరగడానికి తీసుకున్న అనుమతి ఆ నియోజకవర్గంలో తిరగడానికి మాత్రమే ఆ వాహనాన్ని వినియోగించాలన్నారు. లౌడ్‌స్పీకర్స్ తో ఉన్న వాహనాలకు, పాంప్లేట్స్ (కరపత్రాలు) పంపిణీకి, బేనర్లు, పార్టీ జెండాలు పెట్టేందుకు, పోస్టర్లు, హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలన్నా అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఆన్ లైన్ లో అనుమతులు కావాలంటే 48 గంటలు ముందు ఎన్నికల సంఘం వారి లిసువిధిలలో ఏప్ లో గాని, ఆఫ్ లైన్ లో సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసి 24 గంటల్లో అనుమతి పొందవచ్చన్నారు. ఆయా రాజకీయ పార్టీలు గమనించి పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమంకైనా అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆయా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న -పంచకర్ల రమేష్ బాబు

పరవాడ , మార్చి 26, మేజర్ న్యూస్మండలంలో గల ముత్యాలమ్మపాలెం ,నాయుడుపాలెం ,వాడచీపురుపల్లి పరిసర ప్రాంతాల ఆరాధ్యదైవం ముత్యాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించిన జనసేన పార్టీఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులుమరియు పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మపాలెం సర్పంచ్ , అనకాపల్లి జీల్లా పంచాయతీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు ,రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు ,జనసేన నాయకులు , బుగిడి రామ గోవింద్ రావు మరియు పరవాడ మండలం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# భరత్ కుమార్ ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



అనకాపల్లి, మార్చి 26, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం మార్టూరు గ్రామంలో అనకాపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ వారి సతీమణి నివేదిత బుధవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి గురించి వివరిస్తూ మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం భరత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. గడపగడపకు వెళ్తున్నప్పుడు స్వయంగా ప్రజలే మాకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలన్నీ అందుతున్నాయని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మిమ్మల్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, గంగుపం నాగేశ్వరరావు, యల్లపు రమేష్, మర్రిపల్లి శోభ, గొల్లవిల్లి కృష్ణ, నీలకంఠం లక్ష్మి, పచ్చడి పద్మ, సర్పంచ్ కరణం రెవిన్యూ నాయుడు, ఎంపీటీసీ మిద్దె రాజాచంద్రరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒమ్మి మధు, మిద్దె హేమ సుందర్, మాజీ సర్పంచ్ కరణం కృష్ణ, వైస్ సర్పంచ్ బేత ప్రవీణ్, స్కూల్ చైర్మన్ దంట్ల ప్రకాశరావు, మండే సోమనాయుడు, కరణం శివ, కొలిమెర్ల గోవింద్, పల్లేల సాయికిరణ్, పెద్ద ఎత్తున మహిళలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిపై రాజకీయ పార్టీలతో ఆర్డీవో సమావేశం

నర్సీపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్ : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రానున్న ఎన్నికలలో రాజకీయ పార్టీలు అనుసరించాల్సిన నియమావళి పై నర్సీపట్నం ఆర్డిఓ, మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్ వి జయరాం స్థానిక రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సాయంత్రం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులను చదివి వినిపించారు. సమావేశంలో ఆర్డిఓ మాట్లాడుతూ, రాజకీయ పార్టీల నాయకులు ఇంటింటా ప్రచారం చేయాలన్నా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతి తప్పనిసరి అన్నారు. సభలు సమావేశాలతో పాటు కరపత్రాలు పంపిణీ చేయాలన్నా "సువిధా"యాప్ ద్వారా గాని, లేదా నేరుగా రిటర్నింగ్ అధికారి ద్వారా గాని అనుమతి పొందవచ్చన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ఏ విషయంలో ఫిర్యాదు లేదా అభ్యంతరం వ్యక్తం చేసినా,ఎన్నికల నియమావళికి లోబడి వెంటనే చర్యలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్నికల నియమావళి, అనుమతులు, వాహనాలు, నామినేషన్ పత్రాలు, తదితర అంశాలను రాజకీయ పార్టీల నాయకులకు ఆయన వివరించారు. ఎన్నికలు సజావుగా



జరగడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు శ్రీరాములు, రవిబాబు, ఎం సి సి నోడల్ అధికారి కే జాన్ లింకన్, వివిధ రాజకీయ పార్టీల నుండి గవిరెడ్డి రమణ, యాకా శివ, మీసాల సుబ్బన్న, బొంతు రమణ, అడిగర్ల సతీష్, గవిరెడ్డి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు ఉద్యోగుల సంక్షేమం పై సంఘాలు పనిచేయాలి

## అదనపు కమిషనర్ : కోటేశ్వరరావు

అమరావతి, మార్చి 26 : ప్రజా రవాణా శాఖ లో చిరు ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఉద్యోగుల సంఘాలు పని చేయాలని ప్రజా రవాణా శాఖ, ఆపరేషన్ విభాగం అదనపు కమిషనర్ ఎ.కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం కేంద్ర కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ బాల్యం నుండి జరిగిన సంఘటనలు ఫెడరేషన్ నాయకులతో పంచుకున్నారు. తాను ప్రభుత్వ వసతి గృహం ద్వారా చదువుకోవడం జరిగింది. అలాగే డిగ్రీ పూర్తి చేసే వరకు ఉచిత భోజనం పథకం లేనందున కేవలం రెండు పుటలు మాత్రమే భోజనం చేయడం జరిగిందని, కనీసం సినిమా కూడా చూడలేదని తెలిపారు. తాను ఈ నెల 31 వతేదీన ఉద్యోగ విరమణ చేయునున్న నేపథ్యంలో వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కోటేశ్వరరావు ఉద్యోగులకు చేసిన సేవలు మరువలేనిదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోటేశ్వరరావు ను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ముఖ్య సలహాదారుడు సి.బి.ఎస్.రెడ్డి, ముఖ్య ఉపాధ్యక్షుడు జి.వి.రావు, ఉపాధ్యక్షులు జానీ, రవిబాబు,



ఎ.వి.వి.సత్యనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి కె.వి.శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శిలు సుజనా, అప్పారావు, యూ.వి.రత్నం, వివిధ జోన్, జిల్లా, డిపో నాయకులు సుబ్బారావు, టి.ఎస్.రావు, రవి, దేముడు, కె.ఎన్.రావు, గోవింద్, విష్ణు తదితర నాయకులు పాల్గొన్నారు

# అనకాపల్లి ఎంపీ అభ్యర్థి ముత్యాలనాయుడు.



అనకాపల్లి, మార్చి 26, మేజర్ న్యూస్: అనకాపల్లి వైఎస్సార్సీపీ ఎంపీ సీటు డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు కి కేటాయించడంతో అనకాపల్లిలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలక రవి ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు ఆనందంతో మందు గుండు వెలిగించి ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పలకా రవి మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంలో అంచలంచెలుగా ఎదుగుతూ డిప్యూటీ సీఎం స్థాయి పదవులు నిర్వహించిన బూడి ముత్యాల నాయుడు అనకాపల్లి ఎంపీగా బరిలో దిగడం అభిమానులు కార్యకర్తలలో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో అనకాపల్లి నియోజకవర్గం నుండి భరత్ ను ఎమ్మెల్యేగా బూడి ముత్యాల నాయుడు ని ఎంపీగా గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో 80 వ వార్డు కార్పొరేటర్ నీలిమ భాస్కర్, నూకాంబిక ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ తదితరులు పాల్గొన్నారు.

## వాసుపల్లి" గెలుపునకు

# మత్స్యకారుల మద్దతు

**- మిమ్మల్ని గెలిపించడం మా బాధ్యత**

**- ఎమ్మెల్యే సమక్షంలో**

**పార్టీలో చేరిన 100మంది బోట్ ఓనర్స్**



**విశాఖపట్నం, మార్చి 26, మేజర్న్యూస్:**మత్స్యకారుల సమస్యలను అసెంబ్లీలో కూడా లేవనెత్తి పరిష్కరించిన ఒకే ఒక్క మా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ను గెలిపించుకోవడం మా వంతు బాధ్యతని ఫిషింగ్ హార్బర్ బోటు ఓనర్స్ ముక్తకంఠంతో వెల్లడించారు. ఆసిల్ మెట్ట ఎమ్మెల్యే కార్యాలయంలో 100మంది పైగా బోట్ ఓనర్స్ వైసీపీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే వాసుపల్లి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోట్ ఓనర్స్ మాట్లాడుతూ మత్స్యకారులకు 50ఏళ్లకే పెన్షన్ పెట్టాలనిఅసెంబ్లీ లో మాట్లాడి సాధించిన ఘనత మా ఎమ్మెల్యే కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మత్స్యకారులకు ఇస్తున్న ప్రాధాన్యత నచ్చి పార్టీ లో చేరామని, మాకు స్థానికంగా అండగా ఉంటున్న ఎమ్మెల్యే వాసుపల్లి నీ అత్యధిక మెజార్టీ తో గెలిపించికోవడం మా బాధ్యత అన్నారు. ఎటువంటి కష్టమన్న ఇంటిముందు వాలే నాయకుడూ, నిత్యం ప్రజాసేవకు పరితపించే వాసుపల్లి గణేష్ కుమార్ మాత్రమే గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిషింగ్ హార్బర్ బోటు ఓనర్స్ చెన్నా అప్పారావు, వాసుపల్లి ఎల్లారావు, గంటా దాసు దౌలపల్లి దాసు, కుంజుమాన్, బొడ్డు ఆనంద్, కే అప్పన్న, అల్లిపిల్లి చిన్నారావు, మేడ ఎల్లయ్య, మైలపిల్లి చిన్న ఎర్రన్న, మైలపిల్లి ఎల్లయ్య తదితరులు పార్టీలో చేరారు.

# వైసీపీలో చేరిన రవి రాజు



విశాఖపట్నం, మార్చి 26, మేజర్‌న్యూస్ :వైసీపీ మాజీ నగర అధ్యక్షుడు జీవీ రవి రాజు సుధీర్ఘ కాలం తర్వాత మళ్లీ ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. జి.వి.రవిరాజు తో పాటు జనసేన నాయకులు బొగ్గు శ్రీనివాస్, బొడ్డేటి అనురాధ కూడా వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ. సుబ్బారెడ్డి, గాజువాక వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, విశాఖ నార్త్ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే. రాజు తదితరులున్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## తాగునీరు వృధా కాకుండా

## ప్రజల్లో అవగాహనా కల్పించాలి

## అధికారులకు దిశా నిర్దేశం చేసిన

## జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున

**విశాఖపట్నం, మార్చి 26, మేజర్‌న్యూస్:** జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎక్కడా తాగునీటి కొరత లేకుండా అవసరమైన ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. అలాగే తాగునీరు వృధా కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చైతన్యం కలిగించాలని చెప్పారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వేసవిలో తాగునీటి అవసరాల సన్నద్ధత అంశాలపై జీవీఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో నీటి కొరత లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవీఎంసి, ఆర్.డబ్యాఎస్,నీటి వనరులు,పంచాయతీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా లో గత నవంబర్, డిసెంబర్ మాసాల్లో వర్షపాతం తక్కువగా నమోదైందని, అదే ఇంకా కొనసాగు తుందని తెలిపారు. కావున నీటి సౌలభ్యాన్ని ముందే అంచనా వేసుకొని, ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి సమస్య లేకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నీటిని సరఫరా చేయాలన్నారు. మంచినీటి బోర్లు, మోటార్లు, పైపులు, ట్యాపులు మరామ్మతులకు గురైతే తక్షణమే మరామ్మతులు



చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు వృధా కాకుండా నీటి వనరులు, వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు.జీవీఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ మాట్లాడుతూ ఏలేరు, గోదావరి, గోస్తని, రాయపూడి, తాటిపూడి, మేహాద్రి గెడ్డ, గంభీరం, ముడసర్లోవ నుంచి తాగునీరు లభిస్తుందని అన్నారు. ఏలేరు నుంచి అధిక శాతం నీటిని విశాఖ సిటీ వరకు వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. కొన్నింటిలో నీటిసాంద్రత తక్కువగా ఉందని కలెక్టరుకు వివరించారు. ఇటువంటి పరిస్థితిల్లో ఏలేరు నుంచి మేహాద్రి గెడ్డకు పంపింగ్ ద్వారా నీటిని పంపించేలా తొలిసారి ప్రయత్నం చేయనున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 15 నుంచి జూలై వరకు ఈ ప్రయోగం చేయడం ద్వారా రోజుకు అదనంగా 50 క్యూసెక్కుల నీటిని విశాఖ ప్రజలు వినియోగించుకునే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారుఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ కె.వి.వి.చౌదరి, జిల్లా పరిషత్ డెప్యూటీ సీఈఓ డి. సత్య నారాయణ, జీవీఎంసి వాటర్ సప్లై పర్యవేక్షక ఇంజినీర్ కె.వి.ఎన్ రవి, వాటర్ రీసోర్సెస్ పర్యవేక్షక ఇంజినీర్ కె. సూర్య కుమార్, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వి.ఎ. శ్రీనివాసరావు,ఇతర విభాగాల ఇంజినీర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ ఏడు నుంచి

# శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర

## నెల రోజులు పాటు అంగరంగ వైభవంగా వేడుకలు



అనకాపల్లి, మార్చి 26, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అనకాపల్లి గవరపాలెంలో వేంచేసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారి వార్షిక జాతర మహెూత్సవం ఏప్రిల్ ఏడవ తేది నుంచి నెల రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ శాఖల సమన్వయంతో నెల రోజుల పాటు అమ్మవారి వార్షిక జాతర మహెూత్సవం ఈ ఏడాది మరింత భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నామని అన్నారు. ఆలయం పరిసర ప్రాంతాల్లో నిండుగా చలువ పందేళ్లు వేసి, భక్తుల సౌకర్యార్థం 15 వేల మంది పట్టే విధంగా క్యూ లైన్ల ఎర్పాటు చేస్తున్నామన్నారు. అలయం పునర్ నిర్మాణంలో ఉన్న కారణంగా భక్తులు అమ్మవారిని బాలాలయంలో దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. వచ్చే నెల 22 వా తేది నాటికి అమ్మవారి నూతన ఆలయం నిర్మాణం పూర్తి అవుతుందని అన్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, ఆర్టీసీ, ఎక్సైజ్, జీవీఎంసీ అధికారుల సమన్వయంతో కన్నుల పండువగా జాతర నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత, జిల్లా ఏ సీ సుధారాణి, ట్రాఫిక్ సీ ఐ పై పాల్గొన్నారు.

# ఘనంగా నల్లమారమ్మ అమ్మవారిల

# నెల పండుగ మహెూత్సవం



అనకాపల్లి, మార్చి 26, మేజర్ న్యూస్: మండలంలోని బీఅర్టీ కాలనీలో వేంచేసియున్న గ్రామ దేవత నల్లమరమ్మ తల్లి అమ్మవారి నెల పండుగ సందర్భంగా మంగళవారం అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవత నెల పండుగను పురస్కరించుకొని గ్రమస్తులందరు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి ముడుపులు, మొక్కుబడులు తీర్చుకున్నారు. గ్రామ ఎంపీటీసీ సభ్యులు మొల్లేటి హైమావతి శివాజీ దంపతుల సమక్షంలో ఆలయం వద్ద సాయంత్రం గ్రామానికి చెందిన గంగా పరదేశమ్మ కోలటం గ్రూప్ సభ్యులు కోలటకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పైడిమాంబ అమ్మవారి జాతర



ఆరిలోవ, మార్చి 26, మేజర్‌న్యూస్ : భక్తుల కల్పవల్లిగా కోరిన కోరికలు తీర్చే ఆరాధ్య దేవతగా విశాఖ స్థానిక జీవీఎంసీ 10వ వార్డు పాత డైరీ ఫారం వద్ద వెలసిన శ్రీ పైడిమాంబ అమ్మవారి వార్షికోత్సవ నవరాత్రి జాతర మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం అమ్మవారి పండుగ సందర్భంగా భక్తులు వేకువజాము నుండి సహస్ర,కుంకుమార్చనలు అభిషేకములు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వి సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకుని తీర్గ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోండా శ్రీనివాసరావు కనకరాజు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే

# రానున్న ఎన్నికలలో వైసీపీని గెలిపించండి.



పద్మనాభం, మార్చి26,మేజర్ న్యూస్: రాష్ట్రంలో పేదప్రజల అభివృద్ధికి సి.ఎం.జగన్ అములు చేసిన పలు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికలలో వైసీపీని గెలిపించాలని భీమిలి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు ప్రజలను కోరారు. మంగళవారం కొవ్వాడ,గందవరం గ్రామాలలో ఎంపీపీ రాంబాబు, పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. అయితే ముందుగా కొవ్వాడ గ్రామంలో నిర్వహించిన ఎన్నకల ప్రచారానికి గ్రామం నుండి నాయకులు, కార్యకర్తలు రాకపోవడంతో ఎమ్మెల్యే అవంతి మండల నాయకులపై అసహనం వ్యక్తం చేసారు.అయినప్పటికీ ఆయన ఉన్న నాయకులతో ప్రతి వీదిలో ప్రచారం చేశారు. అనంతరం గందవరం గ్రామంలో నిర్వహించిన ప్రచారానికి సర్పంచ్ మురళీరాజు, ఎంపీటీసీ రమణరాజు ఆధ్వర్యంలో ప్రజలు ఎమ్మెల్యేకి బ్రహ్మరథం పట్టారు. దీంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పొరపాటున టీడీపీని గెలిపిస్తే సంక్షేమ పథకాలు ఇక రావని ఆయన అన్నారు. వైసీపీని గెలిపిస్తే ప్రస్తుత పథకాలే కాదు,రానున్న రోజులలో మరిన్ని పథకాలను జగన్ అమలు చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు,నాయకులు సన్యాసినాయుడు, ఎర్రిబాబు, బాస్కర్, స్వామినాయుడు, గోవింద, శివరామకృష్ణ, పాల్గొన్నారు.

# ఘనంగా వరుదు కళ్యాణిని

# సత్కరించిన పార్టీ శ్రేణులు



**విశాఖపట్నం, మార్చి 26, మేజర్‌న్యూస్:**ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ప్రభుత్వ విప్పుగా నియమితులైన తరువాత మొట్టమొదట సారిగా విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి ని పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించిన పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రవి రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కృపా జ్యోతి, మహిళా నాయకులు యువ శ్రీ, శ్రీదేవి వర్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో ఘనంగా పైడిమాంబ జాతర



పరవాడ మార్చి 26 మేజర్ న్యూస్:మండలంలో పరవాడ పైడిమాంబ, నాయుడు పాలెం లో ముత్యాలమ్మ పండుగ మహెూత్సవ సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ అమ్మవారిని దర్శించుకొని , ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి రాష్ట్ర వైసీపీ సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేసి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఈ పైడితల్లమ్మ తల్లి పండుగ మహెూత్సవ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ, అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలోకలపాక సర్పంచ్ బోండా కనకరావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, ఎంపీటీసీ అరుణ కుమారి, భక్తులు, తదితరులు

## ప్రజాక్షేత్రంలోనికి భంగపడ్డ కలమట



**కొత్తూరు, మార్చి 26, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఆశించి భంగపడిన మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ ప్రజాక్షేత్రం లోనికి వెళ్ళనున్నట్లు ప్రకటించారు.కొత్తూరు మండలం మాతల లో మంగళవారం ఆయన క్లస్టర్, యూనిట్, మరియు బూత్ ఇంచార్జి లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఇటీవల తెలుగుదేశంపార్టీ విడుదల చేసిన అభ్యర్థులు జాబితా నుండి కలమట పేరు తప్పించి వేరే వ్యక్తికీ ఇచ్చిన సంఘటన పై నియోజక వర్గ ప్రజలకు తెలియ జేసేందుకు నియోజకవర్గం లో పర్యటించనున్నట్లు వెల్లడించారు.అభ్యర్థి ప్రకటన కు వ్యతిరేకంగా పర్యటించి, తెలుగుదేశం చేసిన పొరపాటున్ని ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. నియోజక వర్గ కార్యాచరణ ను సమావేశం లో వివరించారు.

## నాటు సారా స్థావరాలుపై దాడులు

**- 4400 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం**

**- 120 లీటర్ల నాటు సారా స్వాధీనం**



**మెలియాపుట్టి, మార్చి 26, మేజర్‌న్యూస్:** ఎస్. ఇ. బి పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్ ఇంటలిజెన్స్ సిబ్బంది సమన్వయంతో మెలియాపుట్టి మండలం లోని బాణాపురం పంచాయతీ పరిధిలో గల ఎగువ బగడ గ్రామంలో రెండు నాటు సారా స్థావరాల పై మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 4400 బెల్లపు ఊటలను ధ్వంసం చేశారు., 120 లీటర్ల నాట్ సారాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సారా తయారీకి వినియోగించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారు చేసిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడ జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ఎన్నికల నేపథ్యంలో ముమ్మరపుగా దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. సారా తయారీ పై సమాచారం అందించాలని కోరారు. ఎస్ ఈ బి జాయింట్ డైరెక్టర్ గంగాధరం. టెక్కలి ఎస్ ఈ బి సి ఐ రాజశేఖర్, డిటిఎఫ్ సిఐ కుమార్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో
# పాల్గొన్న డీలర్ పై విచారణ



**కోటబొమ్మాలి, మార్చి 26, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాలి మండలం కొత్తపేటకు చెందిన రేషన్ డీలర్ సుంకరి రాము తెదేపా టిడిపి పార్టీ కార్యకలాపాలలో, ప్రచారంలో పాల్గొనడంతో కొత్తపేట వైఎస్ఆర్సిపి నాయకులు దుక్క రామకృష్ణ, మక్క నారాయణరావు తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో రేషన్ డీలరు పార్టీ తరఫున ప్రచారం చేయకూడదని అభ్యంతరం తెలియజేస్తూ, ప్రచారంలో పాల్గొన్న ఫోటోలతో సహా తాసిల్దార్ కు వారు అందజేశారు. తాసిల్దార్ సూచనల మేరకు ఎన్నికల అధికారిగా ఉన్న ఎంపీడీవో ఎచ్చెర్ల పద్మజ ఫిర్యాదుదారులతో మాట్లాడి విచారణ చేపట్టారు. విచారణ నివేదికను టెక్కలి సబ్ కలెక్టర్కు అందజేసినట్లు ఎంపీడీవో తెలియజేశారు.

## తల్లి విజయానికి తనయులు ప్రచారం



**కొత్తూరు, మార్చి 26, మేజర్‌న్యూస్:** పాతపట్నం వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డి శాంతి విజయానికి ఆమెతనయులు ఓం శ్రీకృష్ణ, కొత్తూరు మండలం వైసీపీ నేతలతో కలసి మదనాపురం, ఆర్ కే పురం, పాతపాడు కడుము గ్రామాలు పర్యటించారు.వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం పథకాలను వివరించారు. 2024 లో జరుగుతున్న ఎన్నికలలో తన తల్లి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఇంటింటి కి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రచారంలో ఆయన తో పాటు వైసీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు , కలమట రమేష్, సారిపల్లి ప్రసాదరావు సర్పంచ్ కొంచాడ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అక్రమ ఇసుక తరలింపు!

**వంగర, మార్చి 26, మేజర్‌న్యూస్:** ఇక్కడ నుండియు నిత్య అక్రమ ఇసుక తరలింపు జరుగుతూ ఉంటుంది. పట్టపగలే జరుగుతున్నాఅడిగే దిక్కు లేకపోవటంతో అక్రమార్కుల పంట పొందుతోంది. మంగళవారం నాడు ఉదయం6.15 గంటల సమయంలో ఇసుక ట్రాక్టర్లు వంగర మండలం ఓనెఅగ్రహారం,సంగాం రేవుల నుండి వచ్చిన ట్రాక్టర్లు, వంగర రాజాం ప్రధాన రహదారి మీదగుండానే తరలిస్తుండటం కనిపించింది. ఇసుకతో ట్రాక్టర్ లు పట్ట పగలు అందరూ చూస్తుండగానే అక్రమ ఇసుక తరలింపు జరుగుతున్నప్పటికీ ఎవ్వరూ పట్టించుకోవటం లేదన్న ది చెప్పకతప్పదు. మండల కేంద్రానికి అతి సమీపానున్నటు వంటి ఈ గ్రామాల నాగావళి నది అక్రమ ఇసుక రేవుల నుండియే నిత్యం ఇసుకను తరలింపుజరుగుతుంది.గత కొన్నేళ్ల నుండి యు ఇక్కడ ఇసుక రేవుల నుండి అక్రమ ఇసుక తరలింపు ఏదేచ్చగా జరుగు తున్న ప్పటికీ ప ట్టించుకొనే నాదుడే కనిపించలేదు.ఈ మండలంలో ఇక్కడ నుంచియే కాకుండా కింజంగి వద్ద గలవేఘావతి నది నుండి, అటు ఇరువాడ రేవు నుంచి అక్రమ ఇసుక తరలింపు 365 రోజులు జరుగు తూ ఉన్ననూ అడిగేదిక్కే లేదు.ప్రభుత్వ అనుమతులుకానీ,ఏమి లేకపోయిననూ కొంత మంది ఇసుకను తరలిస్తూ అక్రమ వ్యాపారాన్ని ఇస్టాను సారంగా చేసుకొంటూ జేబులు నింపుకొంటున్నారు. ఏవిధంగా ఎవరికి ఎప్పుడు అవసరం అయినచో ఎవరి ఇష్టం వచ్చినట్లు ఏ అనుమతులు లేకున్ననూ ఇసుక,తరలింపును నిబంధనలకు విరుద్ధంగా చేసుకొంటూ



న్నారు. నాగావళినది నుండియే వీవీఆర్పేట,శివ్వాం,తలగాం రేవులనుండి అక్రమార్కులు ఇసుక తరలింపుకు అడ్డూ,అదుపూ లేదు.దీంతో ఎటువంటి ప్రభుత్వ ఇసుకరేవులులేకపోయినా,అక్రమార్కులు స్వంత ఇసుక రేవులను ఏర్పాటు చేసుకొని రోజుకు వందలాది ట్రాక్టర్ల అక్రమ ఇసుక పెరకవలు చేసి లక్షలాది రూపాయలుతో జేబులు నింపుకొని దర్జాగా ఇసుక ను విక్రయిస్తున్నారు. మరిఈ అక్రమ ఇసుక తరలింపు ను ఏఒక్క శాఖాది కారి ప్రత్యేక దృష్టి పెట్టారన్నది ఇంతవరకూ కనిపించక పోవటంతో ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ ల తో తరిస్తున్న ట్రాక్టర్ల యజమానులు లక్షలకు పడగెత్తుతున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. మరి యంత్రాంగం ఎందుకు మొద్దు నిద్రలో ఉంటుందో అర్థం కాని పరిస్థితి.

## సుందరాడ సచివాలయం
# ఉద్యోగి హఠాన్మరణం



**తెర్లాం, మార్చి 26, మేజర్ న్యూస్:** విధి నిర్వహణలో పనిచేస్తూ గుండె పోటు కి గురై ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఇది. అందుకు సంబంధించి కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ప్రకారం ఉద్ధవోలు గ్రామానికి చెందిన ఉప్పాడ శ్రీకాంత్ (28) సుందరాడ గ్రామ సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. రోజు వారీ మాదిరిగా నే మంగళవారం విధులు చేపడుతున్న తరుణంలో ఒక్కసారిగా గుండెలో నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించారని వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న తలిదండ్రులు కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతిని కి తండ్రీ రామారావు భార్య కుమార్తె ఉన్నారు. అందరిదగ్గర మంచి పేరు తెచ్చుకున్న శ్రీకాంత్ అకాల మరణం పట్ల మండల అభివృద్ధి అధికారి బి. మధుసూదన రావు మండల పరిషత్ అధికారులు అనధికార లు సిబ్బంది సచివాలయం ఉద్యోగులు ప్రజాప్రతినిధులు తదితరులు తమ సంతాపాన్ని తెలియజేశారు.

## లెక్కింపు కేంద్రంను సందర్శించిన జేసీ



**పార్వతీపురం, మార్చి 26, మేజర్‌న్యూస్:** ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రంను జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక మంగళ వారం సందర్శించారు. లెక్కింపు కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నాలుగు నియోజక వర్గాల లెక్కింపు, పార్లమెంటరీ నియోజకవర్గ లెక్కింపు ఉంటాయని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మీడియా సెంటర్ ఏర్పాటు, బందోబస్తు, సీసి కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి కేశవ నాయుడు పాల్గొన్నారు.

## నేడు వంగరలో మాజీ మంత్రి
# కోండ్రు ఎన్నికల ప్రచారం



**వంగర, మార్చి 26, మేజర్ న్యూస్:** రాజాం నియోజక వర్గం తెలు గుదేశం అభ్యర్థి మాజీ మంత్రి కోండ్రు మురళీ మోహన్ రావు నేడు బుధ వారం నాడు వంగర మండలంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నట్లు మండల తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షులు బెజ్జిపు రపు త్రినాదులు ప్రస్తుత పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన్ రావు అరసాడ పెట్రోల్ బంకు ఓనర్ లచ్చు బుక్త కృష్ణమూర్తి లు తెలిపారు. రేపు ఉదయం 07:00 గంటలకు సీతాదేవిపు రం, కొత్త మరువాడ, మరువాడ, కింజంగి, కింజంగి అర్ అండ్ అర్ కాలనీ గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమం లో పాల్గొనున్నట్లు వివరించారు. కావున ఈ కార్యక్రమానికి వంగర మండలం లో ఉన్న అన్ని గ్రామాల నాయకులు, అనుబంధ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జిలు, వార్డు మెంబర్లు,మహిళలు, కుటుంబ సాధికారక సారదులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా కోరుతున్నారు.

## సార్వత్ర ఎన్నికల నిర్వహణకు
# అందరూ సహకరించాలి



**నెల్లిమర్ల, మార్చి 26, మేజర్‌న్యూస్:** మండలం లో అలుగోలు గ్రామం లో సి ఐ, బి వెంకటేశ్వరరావు ఎస్సై రామ్ గణేష్ ఎన్నికల నిర్వహణపై గ్రామ సభ నిర్వహించిప్రజలకు అవగాహన కల్పించారు . జిల్లా ఎస్పీ ఎం. దీపిక, ఆదేశాలతో నెల్లిమర్ల మండలం అలుగోలు గ్రామంలో భోగాపురం సిఐ బి.వెంకటేశ్వరరావు, నెల్లిమర్ల ఎస్ఐ రామ గణేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి, ప్రజలకు ఎన్నికల నిబంధనలు, ప్రవర్తన నియమావళి పట్ల అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రజలందరూ శాంతియుతంగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సహకరించాలని, కోరారు ముఖ్యంగా వివాదాలకు దూరంగా ఉండాలని కోరారు. రెచ్చగొట్టే ధోరణి, తో కాని కవ్వింపు చర్యలకు పాల్పడితే పాల్పడవద్దని తెలిపారు.

## వైసీపీని వీడి టీడీపీలోకి 50కుటుంబాలు
### పార్టీలోకి ఆహ్వానించిన ఉమ్మడి టీడీపీ అభ్యర్థిబగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, మార్చి 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలం జడూరు గ్రామంలో పోలాకి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు గోందు రామన్న ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీని వీడి గుండ హరికృష్ణ, క్రిష్ణ రావు, గోందు వెంకటరమణగారు, ప్రకాష్, గుండ తాతయ్య, గోందు హరికృష్ణ, శ్రీనివాస రావు, మెండ రంగయ్య, దందు వెంకటరమణ, దొంకన చిరంజీవి, యాన్ని ప్రభాకర్, వారి సహచరులు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు వారిని పార్టీ కండువా వేశి ఆహ్వానించిన ఉమ్మడి అభ్యర్థి, సీనియర్ నాయకులు బగ్గు రమణమూర్తి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాలిలో ముగిసిన హనుమాన్ ఉత్సవాలు



**సంతబొమ్మాళి, మార్చి 26, మేజర్‌న్యూస్:** సంతబొమ్మాళి మండల కేంద్రంలో గత మూడురోజులు గా జరుగుతున్న హనుమాన్ ఉత్సవాలు మంగళవారంతో ముగిసాయి. చివరి రోజున సువర్చలాసహిత ఆంజనేయస్వామి వారికి పలువురు భక్తులు తో సింధూర, తమల పాకార్చన, సహస్రనామార్చన పూజలు, మహా రుద్ర హెూమం, బిల్వార్చన పూజ కార్యక్రమాలు సుసరాపు శ్రీకాంత్ శర్మ (గున్న బాబు) ఆధ్వర్యంలో వేదపండితులు నిర్వహించారు. చివరి రోజు పూజా కార్యక్రమంలో స్వామి వారి పూజా కార్యక్రమం విశేషంగా భక్తులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు ముగింపు సందర్భంగానిర్వాహకులు మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వకరించారు. ఈ కార్యక్రమం అలయ కమిటీ సభ్యులు,, భక్తులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు సందర్భంగా నిర్వాహకులు ఆలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ, జెయింట్ వీల్ యత్రికులకు బాగా ఆకట్టు కున్నాయి.రాత్రి స్థానికయువకులు ఆధ్వర్యంలో ' సాంఘిక నాటకం ప్రదర్శించారు.

# మద్యం అక్రమమా..? సక్రమమా..?

### - మూత లేని బీరు అమ్మకాలు
### - జగన్నాథపురం వైన్ షాపులో సిబ్బంది దందా

సంతబొమ్మాళి, మార్చి 26 (మేజర్ న్యూస్): నౌపడ పంచాయితీ జగన్నాథపురంలో ఉన్న ప్రభుత్వ వైన్ షాపు లో మూత లేని బీరు అమ్మకాలు జరిపిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. నౌపడ గ్రామానికి చెందిన యువకుడు ఒక బీరు కొనుగోలు చేయగా దానిపై సీలున్నప్పటికీ మూత లేకపోవడంతో ఒక్కసారిగా అవాక్కయ్యి వెంటనే వైన్ షాప్ సిబ్బందిని నిలదీసేందుకు వైన్ షాపుకు వెళ్ళాడు. సిబ్బందిని నిలదీయగా మూతలేని బీరును బదిలీ చేసి మూత ఉన్న బీరు ఇచ్చినట్లు బాధితుడు తెలిపాడు. అయితే జగన్నాథపురం ప్రభుత్వ మద్యం షాపులో అమ్ముతున్న మందు బాటిల్ అక్రమమా లేదా సక్రమమా అని మందుబాబులకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల కోడ్ నిబంధనలు పాటిస్తూ మద్యం అమ్మకాలు జరపాలని అధికారులు సిబ్బందిని ఆదేశించినప్పటికీ బెల్ట్ బాబులకు అక్రమంగా మద్యం తరలిస్తున్నట్టుగా సార్వత్రిక విమర్శలు వినిపిస్తున్నాయి. మద్యం షాపులో దొరకని బ్రాండ్లు బెల్ట్ షాపులలో దొరుకుతున్నాయని మందుబాబులు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. బెల్ట్ షాపులకు బాటిల్ పై అదనంగా పది రూపాయలు తీసుకొని అక్రమంగా అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

# 28న తోటపల్లి ఆలయాల హుండీల లెక్కింపు



### ఈవో సూర్యనారాయణ వెల్లడి

**గరుగుబిల్లి, మార్చి 26, మేజర్‌న్యూస్:** మండలం పరిధి లోని తోటపల్లి గ్రామంలోని పవిత్ర నాగావళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వేంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీవెంకటేశ్వర శ్రీకోదం డరామస్వా మివారి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమం ఈనెల 28న చేపట్ట నున్నామని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి వి వి సూర్యనారా యణ తెలిపారు. ఈమేరకు మంగళవారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు. దేవస్థానం కార్య నిర్వాహ అధికారి పర్యవేక్షణలో గ్రామ పెద్దల సమక్షంలో ఈహుండీల లెక్కింపు కార్యక్రమమును చేపట్ట సున్నామన్నారు. భక్తులు సేవకుల సహకారంతో హుండీలు తెరచి లెక్కించ నున్నామన్నారు. ఈలెక్కింపులో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న భక్తులు పంచె, కండువా ధరించి ఉదయం 8 గంటలకు ముందు దేవస్థానం కా ర్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూర్యనారాయణ కోరారు.

# గిజబలో శివాలయం ప్రతిష్ట మహెూత్సవముకు ఏర్పాట్లు

### ఏప్రిల్ 1వతేదీ నుంచి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు



**గరుగుబిల్లి, మార్చి 25, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గిజబ గ్రామంలో శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహెూత్సవముల ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా గిజబ గ్రామం ముంపునకు గురికావడంతో గ్రామం సమీపంలో పునరావసం కల్పించారు. ఈ మేరకు గ్రామం సమీపంలో నూతనంగా శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ మును నిర్మాణం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మాణం పనులు పూర్తి కావస్తుం డడంతో ఏప్రిల్ 1వతేదీ నుంచి ప్రతిష్టా కార్యక్రమము నిర్వహించ నున్నామని గ్రామ పంచాయతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, మాజీ సర్పంచ్ మరడాన కృష్ణమూ ర్తినాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యు లు మండల శంకర్రావు తదితరులు తెలిపారు. ఆలయ ప్రతిష్ట కార్యక్ర మముకు దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందిం చాలని కమిటీ సభ్యులు కోరారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

### వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, ఎంపీపీ రామారావు తదితరులు

**గరుగుబిల్లి, మార్చి 26, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నాగూరు, చిలకాం గ్రామాల్లో మంగళవారం జరిగిన వివాహ వేడుకల్లో మాజీ ఉప ముఖ్య మంత్రి, కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణితో పాటు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, నాగూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, తదితరులు నూతన వధూవరు లను ఆశీర్వదించారు. ఈకార్య క్రమంలో వైఎస్ ఆర్ కాంగ్రె స్ పార్టీ నాయకులు కేతిరెడ్డి అచ్యుతరావు, అక్కేన వెంకటనాయుడు, బొచ్చ అప్పలనాయుడు , అక్కేన రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి

## గరుగుబిల్లి ఎస్ఐ అమ్మనరావు వ్యక్తిగత ,తగాదాలు, ఘర్షణలకు దూరంగా ఉండాలని హితవు



**గరుగుబిల్లి, మార్చి 26, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు కోరారు. మండల పరిధిలోని రావి వలస, లఖనాపురం గ్రామాల్లో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహించిన అనంతరం త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అమ్మనరావు మాట్లాడుతూ ఎటువంటి తగా దాలు, వ్యక్తిగత తగాదాలు, ఘర్షణలకు, దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియకు విఘాత%శీ% కలిగిస్తే జరిగే పరిణా మాలు తీవ్రంగా ఉంటాయన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు గొడవలుపడి పోలీస్ స్టేషన్ లు, కోర్టులు చుట్టూ తిరగవద్దని హిత వు పలికారు. ఈసమావేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# లెక్కింపు కేంద్రంను సందర్శించిన జేసీ

## లెక్కింపునకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి



**గరుగుబిల్లి, మార్చి 26, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామ సమీపంలోని హార్టికల్చర్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్లు లెక్కింపు కేంద్రంను పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక మంగళవారం సందర్శిం చారు. లెక్కింపు కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నాలుగు నియోజక వర్గాల లెక్కింపు, పార్లమెంటరీ నియోజకవర్గ లెక్కింపు ఉంటాయని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మీడియా సెంటర్ ఏర్పాటు, బందోబస్తు, సీసి కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై తగు సూచ నలు చేశారు. ఈకార్యక్రమంలో ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, హార్టికల్చర్ యూని వర్సిటీ అసోసియేట్ డీన్ డాక్టర్ బి ప్రసన్నకుమార్ , సర్వేయర్ లు బంకపల్లి శ్రీనువాసరావు, మరడాన స్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేయడం మన బాధ్యత

## అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్



**విజయనగరం బ్యూరో, మార్చి 26, మేజర్‌న్యూస్:** ఓటు వేయడం ప్రతీఒక్కరి బాధ్యతని అసిస్టెంట్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా హిజ్రాలకు మంగళవారం ఓటరు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ మన పాలకులను మనమే ఎంచుకొనే గొప్ప అవకాశాన్ని ఎన్నికలు కల్పిస్తాయని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 97 కోట్లమంది ఓటర్లు ఉన్న మన భారత దేశంలో ఎన్నికలు గొప్ప ప్రజాస్వామ్య క్రతువుగా పేర్కొన్నారు. భారత పౌరులంతా తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలని, ఒక్క ఓటు కూడా వృధా కాకూడదని కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో వివిధ సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. అలాగే ఫిర్యాదులు, వినతుల కోసం వివిధ రకాల యాప్‌లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఫిర్యాదు ఇచ్చిన 100 నిమిషాల్లోనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జగదీష్, మున్సిపల్ సహాయ కమిషనర్ తిరుమలరావు, స్వీప్ జిల్లా నోడల్ అధికారి పి.శ్రీనివాసరావు, స్వీప్ రిసోర్స్/ పర్సన్ పద్మనాభం, హెల్పింగ్ హేండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండబాబు తదితరులు మాట్లాడారు. ఓటర్లచేత ప్రతిజ్ఞ చేయించారు.

# వైసిపిలో చేరికలు



**విజయనగరం టౌన్ మార్చి 26, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పాలన, స్థానికంగా తాము చేసిన అభివృద్ధికి ఆకర్షితులై అనేకమంది తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన కుటుంబాలు వైసీపీలో చేరుతుండడం ఆహ్వానించదగ్గ పరిణామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈరోజు 5, 6, 7 డివిజన్ ప్రాంతాల తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన 134 కుటుంబాలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సమక్షంలో వైసిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువాలను వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన సాగుతోందని అన్నారు. స్థానికంగా నగరాభివృద్ధికి శక్తి వంచన లేకుండా తాము కృషి చేసామన్నారు. చేసిన పనులను చెప్పుకోలేక ప్రతిపక్షం లేనిపోని ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజలు మాత్రం మంచి ఆలోచనతో వైసీపీని గెలిపించేందుకు గట్టి నిర్ణయంతో ఉన్నారన్నారు. 4 సంవత్సరాల 10 నెలల కాలంగా జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమం ప్రజలకు అందిందన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి డివిజన్ స్థాయి నాయకుల నుండి తన వరకు అవసరమైన సహాయ సహకారాలను ప్రజలకు అందించామన్నారు. స్వప్రయోజనాలు జరగలేదన్న అక్కసు తోనే కొంతమంది పార్టీ వీడుతున్నారని అన్నారు. అయితే అంతకు రెట్టింపు ప్రజలు ఇతర పార్టీల నుండి తమ పార్టీలోకి చేరుతున్నారని చెప్పారు. పార్టీని వీడి వెళ్లిపోయిన వారికి వీడ్కోలు పలుకుతున్నామని, పార్టీలోకి వచ్చే వారికి సాదరంగా స్వాగతం పలుకుతున్నామని అన్నారు. విలువ లేని వారు ఎన్ని మాట్లాడినా వాటికి విలువ ఉండదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఎన్నికల అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ద్వారా వైసిపి సత్తా ఏంటో మరోసారి రుజువు కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్వీవి రాజేష్ ,రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, వివిధ డివిజన్లో కార్పొరేటర్లు పొంతపల్లి మాలతి, గాదం మురళి, అల్లు చాణిక్య, కేఏపీ రాజు,మాజీ కౌన్సిలర్ కోరాడ సూర్య ప్రభావతి, జోనల్ ఇన్చార్జులు బోడసింగి ఈశ్వరరావు, పొంతపల్లి గోపి, నమ్మి సూరిబాబు, నమ్మి ఈశ్వరరావు, పైల లక్ష్మి, ధనలక్ష్మి ,బొద్దాన శ్రీను, బంధపు రమణ, బొద్దాన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు ఉద్యోగుల సంక్షేమం పై సంఘాలు పనిచేయాలి

## అదనపు కమిషనర్ : కోటేశ్వరరావు



**విశాఖపట్నం, మార్చి 26, మేజర్‌న్యూస్:** ప్రజా రవాణా శాఖ లో చిరు ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఉద్యోగుల సంఘాలు పని చేయాలని ప్రజా రవాణా శాఖ, ఆపరేషన్ విభాగం అదనపు కమిషనర్ ఎ.కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం కేంద్ర కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ బాల్యం నుండి జరిగిన సంఘటనలు ఫెడరేషన్ నాయకులతో పంచుకున్నారు. తాను ప్రభుత్వ వసతి గృహం ద్వారా చదువుకోవడం జరిగింది. అలాగే డిగ్రీ పూర్తి చేసే వరకు ఉచిత భోజనం పథకం లేనందున కేవలం రెండు పుటలు మాత్రమే భోజనం చేయడం జరిగిందని, కనీసం సినిమా కూడా చూడలేదని తెలిపారు. తాను ఈ నెల 31 వతేదీన ఉద్యోగ విరమణ చేయునున్న నేపథ్యంలో వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కోటేశ్వరరావు ఉద్యోగులకు చేసిన సేవలు మరువలేనిదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోటేశ్వరరావు ను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ముఖ్య సలహాదారుడు సి.బి.ఎస్.రెడ్డి, ముఖ్య ఉపాధ్యక్షుడు జి.వి.రావు, ఉపాధ్యక్షులు జానీ, రవిబాబు, ఎ.వి.వి.సత్యనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి కె.వి.శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శిలు సుజనా, అప్పారావు, యూ.వి.రత్నం, వివిధ జోన్, జిల్లా, డిపో నాయకులు సుబ్బారావు, టి.ఎస్.రావు, రవి, దేముడు, కె.ఎన్.రావు, గోవింద్, విష్ణు తదితర నాయకులు పాల్గొన్నారు

# సిఐటియు జిల్లా ఆఫీస్‌కు కూన వెంకటరావు కంప్యూటర్ వితరణ



**విశాఖపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్:** సిఐటి యు విశాఖ జిల్లా ఆఫీస్‌కు స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ ఉద్యోగి, మాధవధార వాసి కూన వెంక టరావు 40వేల రూపాయలు ఖరీదుచేసే కంప్యూటర్ బహుకరించారు. మంగళవారం సిఐటియు ఆఫీస్‌లో సిపిఐ(ఎం) రాష్ట్ర కారదర్శివర్గ సభ్యులు కొత్తపల్లి లోకనాథం, జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా అధ్యక్షులు కె.ఎం.శ్రీనివాస రావులకు కూన వెంకటరావు ఆయన భార్య జనార్ధనమ్మ, కుమార్తె మృధులతో కలిసి కంప్యూటర్‌ను అందజేసారు. వెంకటరావు కుటుంబానికి సిఐటియు, సిపిఐ(ఎం) జిల్లా కమిటీల తరుపున ధన్యవాదాలు తెలియజేసారు. కూన వెంకటరావు మాట్లాడుతూ సిఐటియు నిరంతరం కార్మిక హక్కులకోసం పోరాడుతుందని, ఆఫీస్ అవసరాలను గుర్తించి కంప్యూటర్‌ను అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇటువంటి సహాయ సహకారాలు అందజేస్తానన్నారు.

# సిపిఎం అభ్యర్థుల్ని చట్టసభలకు పంపించండి



**అరకులోయ, మార్చి 26, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల బరిలో దిగుతున్న సిపిఎం అభ్యర్థులను చట్టసభలకు పంపాలని ఓటర్లను అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఎం నాయకులు పొద్దు. బాలదేవ్, జి.చిన్నబాబు కోరారు. మండల కేంద్రమైన అరకులోయకు సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సుంకరమెట్ట పంచాయతీ కేంద్రంలో గిరిజన ఓటర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. సుంకరమెట్ట గ్రామపంచాయతీ సిపిఎం నాయకుడు సిహెచ్.గురుమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు బాలదేవ్, చిన్నబాబు మాట్లాడారు. గిరిజనులకు అండగా ఉన్న సిపిఎం బలపరిచిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపాలని వారు విజ్ఞప్తి చేశారు. చట్టసభల్లో ఆదివాసుల వాడిని వినిపించేందుకు సమస్యలపై ఉద్యమిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు. గిరిజన హక్కులు, చట్టాలు సమర్థవంతంగా అమలు చేసే నాయకులకు తమ అమూల్యమైన ఓటును వేసి విజయం చేకూర్చాలని వారు కోరారు. గిరిజనుల సమస్యలపై స్పందించని నాయకులకు ఈ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని పొద్దు.బాలదేవ్, జి. చిన్నబాబు అన్నారు. ఈ సమావేశంలో నానిబాబు, అర్జున్, రాజు, ప్రసాద్, విజయ, ఆనందరావు, ప్రేమ్ కుమార్, శ్రీను, శేషయ్య, మత్స్యబాబు, రాము, కేశవ్, అంకుల్, శశికళ, భవాని, మధు, రంజిత్, ప్రసాద్, రామన్న, గుండు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చం నాయుడు పుట్టినరోజు వేడుకలు



**పాలకొండ, మార్చి 26, మేజర్‌న్యూస్:** టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు నాయుడు జన్మదిన వేడుకల ను పాలకొండ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గండి రామి నాయుడు ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ద యంగ్ అండ్ డైనమిక్ కింజరాపు వారసత్వం నందిపుచ్చుకొని. ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలు చేస్తూ టిడిపి ఎదుగుదలను కింజరాపు భుజస్కందాలపై వేసుకొని అన్ని విధాలుగా పార్టీని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో ముందొంచులో నడిపిస్తున్నటువంటి. అచ్చం నాయుడు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు కు పంచి పెట్టారు. అనంతరం పాలకొండ ఏరియా హాస్పిటల్ లో. గండి రామనాయుడు ఆధ్వర్యంలో సుమారు 250 మందికి పళ్ళు రొట్టెలు పంపకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మానలో ఓటమి భయం

### - తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ క్యాడర్ అంతా నా కుటుంబం
### - మా మధ్య చిచ్చు పెట్టి లబ్ధిపొందాలన్నదే ధర్మాన వ్యూహం



**శ్రీకాకుళం, మార్చి 26, మేజర్ న్యూస్:** మంత్రి ధర్మాన ప్రసాదరావులో ఓటమి భయం మొదలైంది... అందుకే తన అనుకూల మీడియాలో తెలుగు దేశం పార్టీలో చిచ్చు పెట్టి లబ్ధి పొందా లని చూస్తున్నారని తెలుగుదేశం- జనసేన- బిజెపీ కూటమి అసెంబ్లీ అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ ఎ కాలనీలో ఉన్న తన నివాసంలో మంగళవా రం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంతా నా కుటుం బమేనని అందరం కలసి ఒక్కతాటిపై నిలిచి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామ ని తెలిపారు. మా మధ్య చిచ్చుపెట్టి మమ్మల్ని విడగొట్టి తన ద్వారా విజయం పొందాలని ధర్మాన ప్రసాదరావు ఆశిస్తున్నారని ఇది ఎప్పటికీ జరగదన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ అంతా ఒక్కటిగానే ఉందని మా అందరి జెండా అజెండా ఒక్కటే తెలుగుదేశం, జనసేన, బిజెపీ కూటమి గెలుపు తనను మీ కుటుంబ సభ్యుడిగా, సోదరుడి గా భావించి మీలో ఒకడిగా అవకాశం కల్పించాలని కోరారు. పార్టీలో ఎవరి ప్రాధాన్యం వారికే ఉంటుందని, ముందు వచ్చినా, వెనుక వచ్చినా అందరూ నా కుటుంబ సభ్యులేనని, పార్టీలో ఎవరి స్థాయి వారిదేనని చెప్పారు. నా వెంట నడిచే వారి ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా నడుచుకుంటానే తప్ప వారి ఆత్మగౌరవానికి ఏనాడూ భంగం కలిగించనని ఈ సందర్భంగా తెలిపారు. అందరికీ చేతులు జోడించి అడుగుతున్నా తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు... నేను మీ వాడిగానే ఉంటా...! మీతోనే ఉంటా...! అందరమూ కలసి అన్నదమ్ముల్లా పనిచేద్దాం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిని గెలుపించుదామని గొండు శంకర్ కోరారు. నియోజకవర్గంలో ధర్మానను ఓడించాలంటే ఇప్పుడు మీ సలహాలు, సూచనలు అవసరం అన్నారు. మీ అందరి సహాయసహకారాల కోసం ఎదురుచూస్తున్నానని, అందరి కలసి ఒక్క కుటుంబంలా ముందుకు పోతే వైసీపీని చిత్తు ఓడించవచ్చునని శంకర్ పిలుపునిచ్చారు.

## రాష్ట్ర రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది

### - నియోజకవర్గంలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉంది
### - అనేక సమస్యలపై అందర్నీ కలుపుకొని పోరాటం చేస్తాను



**శ్రీకాకుళం, మార్చి 26, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రాజకీయాల్లో కొత్త శకం మొదలైందని, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తనకు టికెట్ ఇవ్వడమే ఎందుకు నిదర్శనమని బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి గొండు శంకర్ స్పష్టం చేశారు. నగరంలోని గ్రాండ్ హోటల్ లో మంగళ వారం బిజెపి, టిడిపి, జనసేన పార్టీల నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ నిజాయితీ, చిత్తశు ద్ధితో నియోజకవర్గంలోని సమస్యలపై పోరాటం చేస్తున్న తనను గుర్తించి కూటమి అభ్యర్థిగా సీటు కేటాయించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడుకు ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపా రు. గత ఐదేళ్లుగా వివిధ రాజకీయ పార్టీల్లో ఉండి నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాడుతూ అధికార వైసీపీ ప్రభుత్వం నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. వారందరి కష్టం తనకు తెలుసునని కూటమిలో భాగంగా టిడిపి, జనసేన, బిజెపి నాయకులను, కార్యకర్తలతో సమన్వయం చేసుకొని విజయం కోసం పోరాడుతానని తెలిపారు. నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరు, మురుగునీరుతో పాటు స్టేడియం, ఆమదాలవలస- శ్రీకాకుళం రోడ్డు వంటి సమస్యలపై పోరాడేందుకు మన మంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తమ కూటమి బలాన్ని చూసి మంత్రి ధర్మాన వెన్నులో వణుకు పుట్టిందని అందుకే మన మధ్యన చిచ్చు పెట్టాలని చూస్తున్నారని వివరించారు. నాకు రాజకీయాలు కొత్త కాదు... నా కుటుంబమంతా ప్రత్యక్ష రాజకీయాల్లోనే ఉన్నారు. ఓ సామాన్య కార్యకర్త రాజకీయాల్లోకి రాకూడదా అని ప్రశ్నించారు. కష్టం తెలిసిన వ్యక్తిని నేను... రాజకీయాల్లో ప్రజాసేవ పట్ల, అభివద్ధి పట్ల, చిత్తశుద్ధితో పనిచేసే సంకల్పం ఉండాలన్నారు. అది కొండ... అనకొండా కాదు మన అందరం కలసి పోరా డితే ఎంతటి నేతనైనా ఎదుర్కోవచ్చునని చెప్పారు. మన జెండా అజెండా ఒక్కటే నియోజకవర్గ అభివద్ధి, సంక్షేమం అని గుర్తించాలని కోరారు. తన విజయం అందరి విజయంగా భావించి సహాయ సహకారాలు అందిం చాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చల్లా వెంకటేశ్వరరావు, కోరాడ సర్వేశ్వరరావు, పాండ్రంకి శంకర్, దొండపా టి నవీన్, ఉదయ్, బొంగు భాస్కర్, కూర్మారావుతో పాటు పాల్గొన్నారు.

# టిక్కెట్ కోసం పడిగాపులు

## కొలిక్కి రాని పాలకొండ ఉమ్మడి అభ్యర్థి ప్రకటన



**పాలకొండ, మార్చి 26, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్నికల సందడి మొదల్కొంది. అభ్యర్థుల ప్రచారంలో బిజీగా ఉన్నారు. ప్రత్యర్థిపై అస్త్రాలతో యుద్దానికి సై ఉంటున్నారు. పాలకొండ మాత్రం వాతావరణం గుంభనం కనిపిస్తోంది. వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కళావతిని ప్రకటించారు. కూటమి అభ్యర్థి ప్రకటనపై ఉత్కంఠ సాగుతుంది. రోజుకో విధంగా సమీకరణాలు మారుతున్నాయి. టీడీపీ గ్రూపులో ఇంటి పోరును తట్టుకోలేక జనసేనకు సీటు కేటాయిస్తున్నట్టు వార్తలు లీకులు చేశారు. అయితే ఇక్కడ జనసేనకు కేడర్ లేదు.. నాయకుడు లేమి కారణంగా సరైనా అభ్యర్థే దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో టీడీపీలో ఇంత వరకు ఆశావాహులగా వున్న నేతలంతా జనసేన ముఖ్యనేతలను కలిసి చాపకిందనీరులా ప్రయత్నాలు సాగించారు. రోజుకు పోటీ తీవ్రత కొనసాగుతుండటంతో ఏకంగా జనసేన అధినేతను టీడీపీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ వర్గంతోపాటు, ఆయనకు వ్యతిరేక వర్గం భూదేవీ కూడా టిక్కెట్ కేటాయిస్తే.. జనసేనలో చేరిపోవడానికి సిద్ధమని సంకేతాలిస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే ఉపాధ్యాయు రాలు తేజోవతి కూడా మొదట్లో టీడీపీ టిక్కెట్ కోసం ప్రయత్నాలు సాగించారు. ఆమె కూడా జనసేన ముఖ్యనేతలను కలుస్తూ.. అవకాశమిస్తే గ్రూపుల బెడద లేకుండా చూసుకోవడంతోపాటు ఆర్థిక భారాన్ని కూడా భరించడానికి సిద్ధమని చెబుతున్నట్లు తెలుస్తోంది. మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయం చుట్టూ ఆశావాహులంతా తన అనుచరగణంతో ప్రదక్ష ణలు చేస్తున్నారు. మొదట్లో అభ్యర్థి దొరకటం కష్టమైతే.. ప్రస్తుతం.. ఎవరికి ఎంపిక చేయాల్లో అధిష్టానానికి తెలియక తలలు పట్టుకుంటున్నారు. టీడీపీలో ఉన్న నేతలు మొదట్లో కష్టపడిన తమను గుర్తించలేదని చెప్పికొచ్చిన వ్యక్తులు కేవలం టిక్కెట్ కోసం పార్టీ మారడానికి సైతం సిద్ధమౌతున్న నిర్ణయాలపై సర్వత్ర చర్చ సాగుతుంది. ఇక్కడి ఒక్క విషయం చర్చించుకోవాల్సి ఉంది. ఒక చిత్రంలో పార్టీ ఎవరిదైనా..మేము నాయకులం.. మాదే అధికారం.. మాకు టిక్కెట్లు ఇస్తారు.. ఒక నాయకుడు అన్న మాటలు పాలకొండ నియోజకవర్గ ప్రజలకు గుర్తు వస్తున్నాయి. ఇప్పటికే ఇంత వరకు టీడీపీ టిక్కెట్ ఆశించిన పడాల భూదేవీ తన వర్గంతో సోమవారం రాత్రి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను కలిసి తనకు పాలకొండ టిక్కెట్ ఇప్పించాలని కోరింది. ఆదే వరుసలో పాలకొండ టీడీపీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ మంగళవారం పవన్ కళ్యాణ్‌ను కలిసి తన పరిశీలించాలని కోరినట్లు తెలిసింది. రాజకీయాలు ఏ రోజుకు ఏ విధంగా మారుతున్నాయో తెలియని పరిస్థితి నియోజకవర్గంలో కనిపిస్తోంది.